Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
All Function Catering (Veg) Order Taken
Ph: 8985488221, 9494322601
పెద్దగదిలి, సింహగిరి కాలనీ, విశాఖపట్నం
ప్రొప్రైటర్
సంతోష్‌కుమార్ గారు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 154 విశాఖపట్నం, 28 మార్చి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాల్లో ఇప్పటి వరకు పెండింగులో ఉన్న ఫారం-7, 8 దరఖాస్తులపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్నికల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, అన్ని ప్రచార అనుమతులు నిర్దేశిత సమయంలోగా అందజేయాలని పేర్కొన్నారు.

బుధవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి పెండింగ్ దరఖాస్తులు, సీ-విజిల్, ఈఎస్ఎంఎస్, ఎంసిసి అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాల్లో పెండింగులో ఉన్న ఫారం -7, 8 ల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు మంజూరుచేసే అనుమతుల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను నిర్ధేశిత సమయంలోగా పరిష్కరించాలని, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను పటిష్టంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి దురటనలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ఫారం-7,8 దరఖాస్తులు 52 పెండింగులో ఉన్నాయని, వాటిలో 38 ఇతర రాష్ట్రాలకు చెందిన ఫారం-8లు ఉన్నట్లు తెలిపారు. వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీజర్స్‌పై గట్టి నిఘాను ఏర్పాటుచేసి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందు కోసం ఎంసిసి,

(మిగతా 2లో)

## యువత కోసం 20 లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయి



**పుత్తూరు:** యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. అధికారం లోకి వచ్చాక 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. "చదువు కున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలి. మేం ప్రారంభించామనే అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ భాజపానే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలి.

మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా? తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20 వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాది" అని ప్రకటించారు.

## క్లియరెన్స్ సేల్‌కు విశేష స్పందన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లేపాక్షి ఎంపోరియంలో ఈ నెల 31 వరకు నిర్వహించే క్లియరెన్స్ సేల్‌కు అద్భుత స్పందన లభిస్తోందని లేపాక్షి (ప్రభుత్వ రంగ సంస్థ) విశాఖ నగర బ్రాంచి మేనేజర్ ఏ.కార్తిక్ అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27న బుధవారం ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ ఈనెల 31న ముగుస్తుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ ఎం.బాల సుబ్రహ్మణ్యం రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తయారీ దారులే నేరుగా తాము తయారు చేసిన హస్తకళా వస్తువులను ఈ ఎగ్జిబిషన్లో విక్రయిస్తారన్నారు. ఏటికొప్పాక,

(మిగతా 2లో)

## జగన్ యుద్ధ భేరి తోడుగా తల్లి విజయమ్మ



ఏపీలో ఎన్నికల యుద్ధం కీలక దశకు చేరింది. సీఎం జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. బస్సు యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్త ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తండ్రి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించి సర్వ మత ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ ఆశీర్వాదం అందించారు. 21 రోజులు ముఖ్యమంత్రి ప్రజలతోనే ఉండనున్నారు. అటు కూటమి నుంచి చంద్రబాబు ప్రచారం మొదలు పెట్టారు. పవన్ ఈ నెల 30వ తేదీ నుంచి ప్రచారంలోకి దిగనున్నారు.

**జగన్ యాత్ర ప్రారంభం**

ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించిన ముహూర్తం మేరకు సరిగ్గా 10.56 గంటలకు తన నివాసం నుంచి ఎన్నికల ప్రచారానికి బయల్దేరారు. ప్రత్యేక హెలికాప్టర్ లో కడప చేరుకున్న జగన్ ఇడుపులపాయలో తన తండ్రి ఘాట్ వద్ద నివాళి అర్పించారు. తల్లి విజయమ్మతో పాటుగా పార్టీ నేతలు హాజరయ్యారు. రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద ప్రార్ధనలు నిర్వహించారు. అ తరువాత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సు ద్వారా తన ఎన్నికల యాత్ర ప్రారంభించారు. మేమంతా సిద్ధం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర తొలి విడతలో భాగంగా 21 రోజులు నిర్వహించనున్నారు.

**తల్లి విజయమ్మతో కలిసి**

తొలి రోజు పర్యటనలో భాగంగా వేంపల్లి, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు చేరుకొని అక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడి నుంచి నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డకు (వయా దువ్వూరు, చాగలమర్రి) కు చేరు కుని రాత్రికి బస చేస్తారు. ఈ పర్యటన సమయంలోనే జగన్ పలు వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు, యువతతో ప్రత్యేకంగా సమావేశం అవుతారు. వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటారు. ఈ అయిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమం - సామాజిక న్యాయం గురించి వివరిస్తారు. పార్టీ పరిస్థితుల పైన కేడర్‌తో మమేకం అయి వారితో సమీక్ష

(మిగతా 2లో)

## అరకు టీడీపీ, జనసేన ఉమ్మడి బీజేపీ ఎంపీ అభ్యర్ధి కొత్తపల్లి గీత గెలుపు ఖాయం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థిగా బిజెపి అధిష్టానం మాజీ ఎంపీ కొత్తపల్లి గీతను ప్రకటించినందుకు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు, బీజేపీ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ మండల బీజేపీ అధ్యక్షుడు రవిచంద్ర శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో కొత్తపల్లి గీతను రవికుమార్ పెనుమాక బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మర్యాద పూర్వకంగా కలిశారు. పాడేరు, అరకువేలి, రంపచోడవరం అసెంబ్లీల్లో ఎన్ డి ఏ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ టీడీపీ, జనసేన పార్టీల మహా కూటమి పొత్తులో భాగంగా అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన కొత్తపల్లి గీత గతంలో 2014 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 92 వేల ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. 2018 సంవత్సరంలో జన జాగృతి పార్టీని ఏర్పాటు చేసి కొంతకాలం పార్టీని విజయవంతంగా నడిపించారు. ఆ తరువాత బీజేపీ పార్టీలో చేరి తాను స్థాపించిన పార్టీని 2019 సంవత్సరంలో బీజేపీ పార్టీ దేశ అభివృద్ధి కోసం ప్రవేశ పెడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి జన జాగృతి పార్టీని బీజేపీ అధినాయకుల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. ఎంపీగా మరల పోటీ చేయనప్పటికి నిత్యం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలుగా పార్టీకి సేవలు అందిస్తూ అధిష్టానం దృష్టిలో మంచి పేరు కలిగి ఉన్నారు. అంతే కాకుండా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రంప చోడవరం, చింతూరు తుఫానులు, ముఖ్యంగా విలీన మండలాల్లో వరదలు సంభవించి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు నేనున్నానంటూ ఆపదలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు


(మిగతా 2లో)

## ఏయూను సందర్శించిన ఇన్ఫోసిస్ ప్రతినిధులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇన్ఫోసిస్ విశాఖ కేంద్రం ప్రతినిధులు సందర్శించారు. ఇన్ఫోసిస్ విశాఖపట్నం డెలివరి సెంటర్ హెడ్ ఎన్.సురేష్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. వివిధ అంశాలపై ప్రాధమింకంగా చర్చించారు. కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ

(మిగతా 2లో)




## మాజీ మహిళా కౌన్సిలర్ హత్య కేసులో రౌడీ షీటర్‌కు యావజ్జీవం



విశాఖపట్నంలో సంచలనం సృష్టించిన మాజీ కౌన్సిలర్ విజయా రెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్ష ఖరారైంది. నేరం రుజువు కావడంతో రౌడీ షీటర్ కోలా హేమంత్ కుమార్ సహా ఇద్దరికీ యావజ్జీవ ఖైదు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది న్యాయస్థానం. 2019 ఫిబ్రవరి 25న అక్కయ్యపాలెంలో తన ఫ్లాట్ లోనే మాజీ కౌన్సిలర్ విజయారెడ్డి దారుణ హత్య జరిగింది. రాధిక దేవితో కలిసి విజయారెడ్డిని హత్య చేశాడు కోలా హేమంత్ కుమార్. ఎంపీ ఎంవివి కుటుంబం కిడ్నాప్ కేసులోనూ నిందితుడుగా ఉన్నాడు రౌడీ షీటర్ హేమంత్ కుమార్.

**పోలీసుల ప్రకటించిన వివరాల ప్రకారం**

అక్కయ్యపాలెం వద్ద పద్మ భాస్కర ప్రకాష్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెంబరు 502లో మాజీ కౌన్సిలర్ విజయా రెడ్డి భర్తతో కలిసి నివాసముండేవారు. హేమంత్ కుమార్, రాధిక దేవి ఇద్దరు కలిసి విజయా రెడ్డి ఫ్లాట్ తీసుకుంటామని విజయారెడ్డి కుటుంబానికి దగ్గరయ్యారు. 2019 ఫిబ్రవరి 25న విజయా రెడ్డి భర్త ఇంటికి వెళ్లి చూసే సరికి తాళం వేసి ఉంది. ఆమెకు ఫోన్ చేస్తే, ఫోన్ పని చేయలేదు. దీంతో కోలా హేమంత్‌కు ఫోన్ చేశారు విజయారెడ్డి భర్త. ఆమెను అక్కయ్యపాలెం హైవే వద్ద తన కారులో దింపి వెళ్ళిపోయాను అని బదులిచ్చాడు హేమంత్ కుమార్. ఎంత సేపటికీ విజయారెడ్డి ఇంటికి రాకపోవడంతో బంధువులను సంప్రదించాడు భర్త. ఎవరి వద్దకు రాలేదని చెప్పడంతో అనుమానం వచ్చి, ఇంటి తాళం పగలగొట్టి లోపలకు వెళ్ళాడు. బాత్రూంలో విజయారెడ్డి తీవ్ర రక్తస్రావంతో గాయలతో మరణించినట్లు గుర్తించాడు. అమె బంగారు ఆభరణాలు, కారు కనిపించడం లేదని గుర్తించి నాల్గవ పట్టణ పోలీసులను సంప్రదించారు.

రంగంలోకి దిగిన పోలీసులు పక్కా ఆధారలతో నిందితులను పట్టుకున్నారు. హేమంత్ కుమార్, రాధిక పథకం ప్రకారమే కిరాతకంగా విజయా రెడ్డిని హత్య చేసినట్టు గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని నుంచి నగదు, బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం చేసుకున్నారు.

(మిగతా 2లో)

విలేఖరులు కావలెను
విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా
ప్రచురితమవుతున్న ఒక తెలుగు
దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై
విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం,
తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని
పట్టణములలోను తెలివి తేటలతో, కష్టపడి,
సొంతంగా వార్తలు, విశ్లేషణలు,
వ్రాయగలిగిన వారు మీ బయోడేటాను
7013785256కు పంపగలరు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

ఫ్లైయింగ్ స్క్వాడ్స్, పోలీస్ బృందాలతో నిఘాను పటిష్టం చేసినట్లు చెప్పారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక బృందాలను అప్రమత్తం చేశామని వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎం.సి.సి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర రెడ్డి, శేష శైలజ, లక్ష్మారెడ్డి, అఖిల, మూర్తి, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### క్లియరెన్స్ సేల్‌కు విశేష స్పందన

కొండపల్లి బొమ్మలు, కలంకారి, వైట్వుడ్, ఏలూరు కార్పెట్లు కొండపల్లి బొమ్మలు బంజారా-క్రోచెట్ లేస్ ఏటికొప్పాక బొమ్మలు, రోజ్ వుడ్ బొమ్మలు, వెల్వెట్ కార్పెట్స్, లెదర్ పప్పెట్రీ, వైట్ వుడ్ బర్డ్స్, లెదర్ లాంప్ షేడ్స్, బ్రాస్, కాపర్ వేర్, పేపర్ మెష్ ఐటమ్స్ ఎ.పి. వుడ్ కార్వింగ్స్, స్టోన్ కార్వింగ్, రుద్రాక్ష స్పటిక, చేనేత వస్త్రాలు, చీరలు, డ్రెస్ మెటీరియల్, నారాయణపేట చీరలు, కలంకారి, పోచంపల్లి, కాశ్మీరి షాల్స్ ఇంకా మరెన్నో అందుబాటులో ఉన్నాయన్నారు.

హస్తకళా వస్తువులు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు చేయూత ఇవ్వాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

లేపాక్షి ఎంపోరి యంలో వస్తువులకు ఈ నెల 31 వరకు 10 నుంచి 40 శాతం వరకు డిస్కౌంట్ సదుపాయం ఉందన్నారు. నగర వాసులు, పర్యాటకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### జగన్ యుద్ధ భేరీ, తోడుగా తల్లి విజయమ్మ

చేయనున్నారు. పార్టీ పరంగా ఎన్నికల సమయం తీసుకోవాల్సిన చర్యల పైన దిశా నిర్దేశం చేయనున్నారు.

**ప్రజలతో మమేకం**

జగన్ యాత్రలో భాగంగా ప్రతీ పార్లమెంట్ పరిధిలో ఒక సభ నిర్వహించేలా ప్లాన్ చేసారు. ఎన్నికల నోటిఫికేషన్ తరువాత ఎన్నికల ప్రచార యాత్ర జగన్ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 9న ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు జగన్ ముహూర్తంగా నిర్ణయించారు. ప్రస్తుత బస్సు యాత్ర సమయంలో వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్ధనలకు ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో స్థానం కల్పించనున్నారు. ఇక, అటు చంద్రబాబు, పవన్ ఎన్నికల ప్రచార బరిలో ఉండటం ఇటు కూటమి నేతలతో పోటీ పడుతూ ఎన్నికల ప్రచారం సాగించనున్నారు. దీంతో, ఎన్నికల యుద్ధం కీలక అసలైన దశకు చేరింది. ఇక, ప్రచారంలో ఈ ముగ్గురు నేతలకు ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

### అరకు టీడీపీ,జనసేన ఉమ్మడి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపు ఖాయం

చేశారు. అరకు పార్లిమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్టీల నేతలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నారని, ఏజెన్సీలో అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని రైతులకు కిస్సాన్ సమ్మాన్ నిధి, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ, ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు, ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ప్రతీ పేదవారికి ఇల్లు మంజూరు వంటి అభివృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు చేస్తున్నారు అని ఆయన అన్నారు. కొత్తపల్లి గీత పేదల పక్షపాతి, సామాజిక, సమాజ, రాజకీయ అవగాహనతో పాటు, సేవా దృక్పథం ఉన్న బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### ఏయూను సందర్శించిన ఇన్ఫోసిస్ ప్రతినిధులు

సందర్భంగా ఏయూ తరఫున ఇన్ఫోసిస్ హెడ్ ఎన్.సురేష్‌ని సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రతినిధులు ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్‌ని ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న సంస్థలు, విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

### మాజీ మహిళా కౌన్సిలర్ హత్య కేసులో రౌడీ షీటర్‌కు యావజ్జీవం..!

కాల్ డేటా, సి సి టివి ఫుటేజ్, ఇతర టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి ఛార్జిషీట్ ఫైల్ చేశారు. సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నేరం రుజువు కావడంతో నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ. 12వేల జరిమానా విధించింది కోర్టు. రౌడీ కోలా హేమంత్ కుమార్ కిడ్నాప్ కేసులు, దోపిడీ సహా, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ కేసులోను నిందితుడుగా ఉన్నాడు.

విజయారెడ్డి హత్య కేసును ప్రాధాన్యత గల కేసుగా పరిగణించి డీసీపీ క్రైమ్స్ వెంకట రత్నం ట్రైల్‌ను పర్యవేక్షించారు. కేసులో కన్విక్షన్ పడేలా ప్రతిభ కనబరిచిన పీపీ శ్రీనివాస రావు, కేసు ట్రయల్ జరగడంలో పూరోగతి చూపించిన పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ రవి శంకర్ అయ్యనార్ అభినందించారు.

## అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం లక్కవరం వైన్ షాపులో వాచ్మెన్‌గా పనిచేస్తున్న మురుకుర్తి చిన్నబాబు ఇంటి నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన 20 మద్యం బాటిళ్ళను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్టు చోడవరం సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు.

**పంచాంగం**

గురువారం 28-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

| | |
|---|---|
| తిథి | : బ. తదియ సా. 04.20 |
| నక్షత్రం | : స్వాతి సా. 04.32 |
| వర్జ్యం | : రా. 10.28 ల 12.09 |

## డిజిటల్ గోల్డ్ సేవింగ్స్‌కు చెందిన యాప్ 'జార్' ఇరవై మిలియన్ల మార్క్‌కు చేరుకుంది

విజయవాడ, (విశాఖ సమాచారమ్): సేవింగ్స్ విషయంలో 'జార్' ఆచరిస్తున్న వినూత్న విధానాలు, కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌తో, సులువైన కస్టమర్ చర్యలు, సరికొత్త డిజైన్‌తో ఏకంగా ఇరవై (20) మిలియన్ల మార్క్‌ను అందుకుంది. ఒక సగటు జార్ యూజర్ నెలకు ఇరవై రెండు సార్లు యాప్‌ను వినియోగి స్తున్నాడు. ఇదిలా ఉంటే రోజుకు 1 మిలియన్‌కు పైగా ట్రాన్‌సాక్షన్స్‌తో ప్రస్తుత డిజిటల్ గోల్డ్ స్పేస్‌లో జార్ అగ్రస్థానంలో కొనసాగుతున్నది.

జార్ ఒక అద్భుతమైన ఇన్వెస్ట్‌మెంట్ పాలసీని కస్టమర్ల కోసం తీసుకొచ్చింది. ఇందులో ముఖ్యంగా కేవలం సలభై ఐదు సెకన్ల వ్యవధిలో కస్టమర్ కనీసంగా పది రూపాయలతో సేవింగ్స్ మొదలు పెట్టే అవకాశం కల్పించింది. 24కే క్యారట్ బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు కస్టమర్లు అవకాశముంది.



ఇక్కడ డిజిటల్ గోల్డ్ స్వచ్ఛమైన బంగారాన్ని సూచిస్తుంది. కట్టుదిట్టమైన భద్రతా మధ్య సేవ్ చేయబడుతుంది. జార్ యూజర్లు తమ వీలును అనుసరించి ఎంతైనా బంగారాన్ని దాచుకునే అవకాశం ఉంది. దీన్ని తిరిగి బంగారంగా తీసుకునే అవకాశంతో పాటు డబ్బులుగా మలుచుకునేందుకు తమ యూజర్లకు జార్ యాప్ కల్పిస్తున్నది. జార్ అవలంభిస్తున్న వినూత్న విధానాలతో సగటు కస్టమర్ తమ తాకత్తుకు తగ్గట్టు డిజిటల్ గోల్డ్‌పై పెట్టుబడి పెట్టేందుకు తోడు మెరుగైన అవకాశాలు అందిస్తున్నది.

జార్‌ను 2021లో నిశ్చయ్, మిశబ్ అష్రఫ్ స్థాపించారు. భారత దేశంలో సగటు మధ్య తరగతి ప్రజలు రోజు వారీగా ఎలాంటి సేవింగ్స్ చేస్తున్నారో దానిపై దృష్టి పెట్టారు. కానీ దేశంలో సరైన పెట్టుబడి విధానం లేదన్న విషయాన్ని గ్రహిస్తూ మిలియన్ల మందికి ఏదో ఒకటి చేయాలన్న తలంపుతో జార్ యాప్‌ను ముందుకు తీసుకొచ్చారు. ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ఈ యాప్ దోహదపడుతుందని బలంగా నమ్మి మార్కెట్‌లోకి తీసుకొచ్చారు.

ఇలా మొదలైన జార్ యాప్ దినదిన అభివృద్ధి సాధించింది. దేశంలో ప్రస్తుతం ప్రజలు యూపీఐ యాప్‌తో పాటు బంగారంపై మక్కువ కొనసాగిస్తున్నారు. దేశ జనాభాలో 53 శాతం మంది బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

## జనసేన పార్టీని వీడిన వారు నోరు అదుపులో పెట్టుకోవాలి



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం జనసేన కార్యాలయంలో శివదత్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి, PAC చైర్మన్ నాదెండ్ల మనోహర్ గురించి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అని వారన్నారు. మా జనసైనికులంతా కన్న తల్లిలా చూసుకునే జనసేన పార్టీని హేళన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు, ఖచ్చితంగా ప్రజా బహిష్కరణకు గురి చేస్తాం. శేషుకుమారి, సరోజ, లక్ష్మి శివకుమారి మీరు జనసేన పార్టీని వాడుకున్నది చాలు, ఖైదీలపార్టీలో చేరి మీరు శ్రీరంగ నీతులు చెబుతున్నారా? అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవింద రావు, పాము గణేష్, చందర్రావు, జోగారావు, జువ్విన బద్రి, మెరుగు మహేష్, గోవిందు, ఆనంద్ కుమార్, సిహెచ్ రాము, చిన్నా, రాజు, నాగరాజు గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# పోలింగ్ నిర్వహణలో పిఓ పాత్ర కీలకం



**విజయనగరం:** ఎన్నికల్లో పిఓల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఒక్క తప్పు కూడా చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికోసం ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల నుంచి మాస్టర్ ట్రైనీలుగా ఎంపికైన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్‌లో పివోదే సర్వాధికారమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండాలని సూచించారు. రీ పోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితిలోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. వీలైనంత వరకు వేగంగా పోలింగ్ పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. పీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు.తమ వ్యక్తిగత అభిప్రాయాలను, అభిమానాన్ని ఎక్కడా ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ కి 90 నిమిషాల ముందే మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్‌లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. మొత్తం మూడు దశల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అన్ని అంశాలపైనా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్వో ఎస్.డి.అనిత, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకర రావు, ఆర్వోలు ఎంవి సూర్యకళ, బి.శాంతి, బి. సాయిశ్రీ, నూకరాజు, మురళి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వందశాతం సౌకర్యాలు కల్పించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి సెక్టార్ అధికారి తమ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం కనీస సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో తూర్పు నియోజకవర్గం సంబంధించి ఈఆర్వో, సెక్టోరియల్, రూటు అధికారులు, సూపర్వైజర్లతో పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తూర్పునియోజకవర్గం సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, ర్యాంపులు, నీటి వసతి, మరుగు దొడ్డి, ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇందులో ఈఆర్వోలు ఇచ్చిన నివేదిక మేరకు ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి ఈ నెల చివర లోగా వందశాతం పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను మరొకసారి క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇంకనూ కనీస సౌకర్యాలను కల్పించాల్సిన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ప్రతి సెక్టార్ అధికారి తమ పరిధిలో ఉన్న రూట్ను ఫైనలైజ్ చేయాలని ఆదేశించారు. బస్సులు వెళ్ళుటకు అనుకూలంగా లేని చోట చిన్న వాహనాలకు ప్రతిపాదన చేయాలని అన్నారు. ఈవీఎం వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం యొక్క లే అవుట్ సర్వే చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రం యొక్క పేరు అందరికీ కనిపించేలా ఉండాలని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువ ఉన్నచోట ప్రజలకు ఓటు పట్ల చైతన్యం కలిగించేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తూర్పు ఈఆర్వో సునీత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అనూష, జీవిఎంసి ఈ.ఈ, రూరల్ ఎం.అర్.వో తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లికి 29న సీఎం రమేష్ రాక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 29న అనకాపల్లి విచ్చేస్తున్న బిజెపి నేత అనకాపల్లి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ స్వాగత కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. స్థానిక సన్ క్యాస్టల్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులతో పాటు మూడు పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 ఉదయం సీఎం రమేష్ హైదరాబాదు నుండి అనకాపల్లి విచ్చేస్తున్నారన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్టులో ఆయనకు స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. అలాగే పార్టీ శ్రేణులు లంకెలపాలెం నుండి ఆయనకు స్వాగతం పలికి అనకాపల్లి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.. అనకాపల్లిలో భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒక్కొక్క నియోజకవర్గాల నుండి 100 కారులలో ఆయనకు స్వాగతం పలికేందుకు తరలిరావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నుండి అనకాపల్లి వచ్చిన సీఎం రమేష్ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి వస్తారని అనంతరం బిజెపి పార్టీ కార్యాలయానికి వెళతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అనకాపల్లి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పైలా ప్రసాదరావు, కె ఎస్ ఎన్ రాజు, పప్పల చలపతిరావు, సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, పీలా గోవింద సత్య నారాయణ, పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

ఈ-టెండరు నోటీస్ నెం. బి/ఈ.29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-28 టు 29-2023-24
ఐఆర్ఈపీఎస్ ద్వారా దిగువ తెలిపిన పనులకు టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

వ.నెం.: 01 టెండరు నెం.: బి/ఈ.29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-28-2023-24 తేది. 21.03.2024 పని పేరు : బిజెడ్ఎ డివిజన్- బిజెడ్ఎ- బిడిఆర్ సెక్షన్ నందు పాత ఇన్సులేటర్ల భర్తీ. అంచనా విలువ: (రూ): 46,05,750/- బిడ్ సెక్యూరిటీ (ధరావత్తు) (రూ): 92,100/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 18.04.2024 గం. 15.00లకు

వ.నెం.: 02 టెండరు నెం.: బి/ఈ.29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-29-2023-24 తేది. 25.03.2024 పని పేరు : విజయవాడ డివిజన్: స్టేషన్లలో ప్రజాభద్రత/ఎస్‌పి/ ఎస్ఎస్‌పి బిజెడ్ఎ డివిజన్ యొక్క టిఎస్ఎస్ పనులు. అంచనా విలువ: (రూ): 1,79,60,258/- బిడ్ సెక్యూరిటీ (ధరావత్తు) (రూ): 2,39,800/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 29.04.2024 గం. 15.00లకు

వ.నెం. 1 & 2- టెండరు ఫారం వెల (రూ) : లేదు
ఎస్ఆర్. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిఆర్‌డి, విజయవాడ
PUB/0309

ఈ-టెండరు నోటీస్ నెం. బి/ఈ.29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-30-2023-24 తేది. 26.03.2024
ఐఆర్ఈపీఎస్ ద్వారా దిగువ తెలిపిన పనులకు టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

వ.నెం.: 01 టెండరు నెం.: బి/ఈ.29-టిఆర్‌డి-టిఎస్‌డిఆర్-30-2023-24 పని పేరు : బిజెడ్ఎ డివిజన్‌లో ప్రధాన పవర్ ఫ్యాక్టర్ తగ్గింపు అమరికను అందించడం. అంచనా విలువ: (రూ): 46,15,500/- బిడ్ సెక్యూరిటీ (ధరావత్తు) (రూ): 92,300/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు మూసివేయు తేది: 30.04.2024 గం. 15.00లకు

వ.నెం. 1 - టెండరు ఫారం వెల (రూ) : లేదు
ఎస్ఆర్. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిఆర్‌డి, విజయవాడ
A0390 PUB/0310

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

# మళ్లీ గెలుపు మనదే : కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్ని పార్టీలు జత కలిసినా ఎంతమంది ఏకమైనా ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ వైపే ఉన్నారని మళ్ళీ గెలుపు జగన్ మోహన్ రెడ్డిదేనని ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకే వీధి, చింతపల్లి మండలాల శ్రేణులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు అభ్యర్థి తనూజ రాణిని, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రాజు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పాడేరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్ రాజు, పీలా వెంకటలక్ష్మి హాజరైన ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మళ్లీ అల్లూరి సీతారామ రాజు జిల్లాలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరాలని పాడేరు శాసనసభ్యులుగా విశ్వేశ్వర రాజుని, అరకు పార్లమెంటు సభ్యులుగా తనూజ రాజు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఏ నిర్ణయానికైనా పార్టీ శ్రేణులు అంత కట్టుబడి ఉండాలని సూచించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన జరిగిందని 2014లో 68 స్థానాలతో ప్రతిపక్ష హోదాను సంపాదించుకున్న పార్టీ 2019లో భారీ మెజారిటీతో 151 స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాన్ని స్థాపించడం జరిగిందన్నారు. జగనన్న ఈ ఐదేళ్ల కాలంలో పేదల పక్షాన నిలిచి పాలన అందించారని పేర్కొన్నారు. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు చూడని సంక్షేమ, అభివృద్ధి పనులను జగన్మోహన్ రెడ్డి అందించారని పేదల ముఖాల్లో చిరునవ్వులు ఈ ఐదేళ్లలో కనిపించాయని ఇవి కొనసాగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి తన వల్ల ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే తనకు ఓటు వేయాలని నిర్భయంగా అడిగే ధైర్యం చేయ గలుగుతున్నారంటే ఆయన అందించిన పాలనే దానికి కారణం అన్నారు. ఈ ఐదేళ్లలో పాడేరు నియోజకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించుకో గలిగామని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లయిన అభివృద్ధికి నోచుకోని పరిస్థితుల్లో మనం చూసామని ఈ ఐదేళ్లలో మాత్రమే అభివృద్ధి అనేది కనిపించిందన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి లాంటి విజన్ ఉన్న నాయకుడు పాలకుడు కాకపోతే మళ్లీ ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలంతా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీలు బోయిన కుమారి, కోరాబు అనూష దేవి, వైస్ ఎంపీపీలు గోపి నాయక్ శారద, వెంగళరావు, సర్పంచ్ దురియా పుష్పలత, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ హలియారాని, గిరి, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, జీకే వీధి చింతపల్లి మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.

# పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పంచాయితీ రాజ్ & రూరల్ డెవలప్ మెంట్ శాఖ కమీషనరు కె.కన్నబాబు IAS వారి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, కాకినాడ మీటింగ్ హాలునందు కాకినాడ జిల్లాకు చెందిన, పంచాయితీ రాజ్ శాఖలకు చెందిన అధికారులతో కేవలం అవగాహన సదస్సును నిర్వహించి ఆయా గ్రామాలలో, మండలములలో అమలు జరుగుచున్న వివిధ రూరల్ డవలప్‌మెంట్ శాఖ పరిధిలో చేపట్టుచున్న పనుల వివరములు ఆయా యం.పి.డి.ఓలు, ఎపిఒలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతము అందరము భారత ఎన్నికల కమీషన్ ప్రవర్తనా నియమావళి పరిధిలో ఉన్నందున మరియు ప్రధానంగా ఎన్నికల విధులు నిర్వహించుటలో అధికారులు అందరు భాగస్వామ్యమై ఎన్నికల విధులు నిర్వహించవలసి యున్నదని తెలియజేయుచూ, ప్రస్తుతము అమలు జరుగుచున్న MGNRGES మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా చేపట్టుచున్న పనులయొక్క వివరములను అడిగి తెలుసుకొని, దానిపై సూచనలు ఇస్తూ, ప్రతి అధికారి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చక్కని ముందస్తు ప్రణాళిక తయారుచేసుకొని సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేపట్టినయెడల ఆ గ్రామము, ఆమండలము, ఆ జిల్లా మంచి ప్రగతి సాధించుటకు అవకాశము ఉంటుందని, కావున అందరు అధికారులు మంచి అవగాహన కలిగి చక్కని సాంకేతిక ప్రణాళికతో పనులు చేపట్టించాలని సూచించారు. అలాగే ప్రస్తుత వేసవి దృష్ట్యా ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించియున్నారు. తదుపరి ఇతర డివిజనల్, జిల్లా అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించిన అనంతరము ప్రతి అధికారి మంచి ప్రవర్తన, మంచి అవగాహన, మంచి దృక్పథము కలిగి పనిచేయాలని సూచించి సభను ముగించారు. ఈ సదస్సుకు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీరామచంద్ర మూర్తి, డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.యస్.రాంగోపాల్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి కె.భారతి సౌజన్య, డ్వామా పథక సంచాలకులు ఎ.వెంకట లక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు అర్.డబ్ల్యు.యస్., యం.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీరు బి.వి.యస్. మూర్తి మరియు యితర డి.యల్.డి.ఓలు, డి.యల్.పి.ఓలు, ఎపిడిలు, ఎపిఓలు మరియు విస్తరణాధికారులు యితర జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ తరపున హ్యాట్రిక్ కొడతా

గుడివాడ నియోజకవర్గం నుంచి తాను ఐదోసారి గెలవబోతున్నానని వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. తనను ఓడించేందుకు బయటి వ్యక్తులను తెస్తున్నారని విమర్శించారు. ఎంత మంది వచ్చినా వైసీపీ తరపున తాను హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని చెప్పారు. ఈ ఎన్నికల్లో అమెరికా నుంచి వచ్చిన వ్యక్తిని చంద్రబాబు తనపై పోటీకి పెట్టారని, వచ్చే ఎన్నికల్లో అంతరిక్షం నుంచి అభ్యర్థిని తెచ్చుకుంటారని ఎద్దేవా చేశారు. గుడివాడ టీడీపీ అడ్డా, గాడిద గుడ్డు అంటూ చంద్రబాబు సొల్లు కబుర్లు చెపుతున్నారని విమర్శించారు.

తనను ఓడించాలనుకుంటున్న చంద్రబాబు, లోకేశ్‌లకు సవాల్ విసురుతున్నానని దమ్ముంటే గుడివాడలో తనపై పోటీ చేసి గెలవాలని అన్నారు. చంద్రబాబు 420 అనే విషయం గుడివాడ, చంద్రగిరి, పామర్రు ప్రజలకు తెలుసని చెప్పారు.

తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు తనను ఓడించలేరని అన్నారు. ఏపీలో మళ్లీ వచ్చేది వైసీపీనే అని గుడివాడలో మళ్లీ గెలిచేది తానే అని చెప్పారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని తాము ప్రజల్లోకి వెళ్లి ఇదే విషయం చెపుతామని అన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఈ నోటీసు ద్వారా అందరికీ తెలియజేయునది ఏమనగా మేము, అనగా ఎఫ్.ఎక్స్.బి సురక్ష ఎంటర్ప్రెనర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్. రిజిస్టర్ నెం AMC/VSP/DCO/2011/2853 డోర్ నం. 4-342, 2వ అంతస్తు, పాత డైరీఫారం, ఆదర్శ్ నగర్, విశాఖపట్నం -40. ఫోన్. 9912882575లో గల సంస్థను సభ్యులు మరియు డైరెక్టర్స్ కలసి ఏకగ్రీవంగా అంగీకరిస్తూ తేది 31-03-2024న డిసాల్వ్ చేయుటకు 25-03-2024న జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో నిర్ణయించడం జరిగింది.

సంస్థతో సంబంధం వున్న ఏ వ్యక్తులకైనా ఎటువంటి అభ్యంతరాలున్నా మాకు నేరుగా క్రింద తెలిపిన చిరునామాలో తగిన రుజువులతో ఈ ప్రకటన వెలువడిన 21 రోజులలోగా సంప్రదించగలరు.

21 రోజులలోగా ఎటువంటి అభ్యంతరాలు అందని పక్షంలో మేము ఇది అందరికీ సమ్మతమని భావించడం జరుగుతుంది.

అడ్రస్: S.V.R.S.K.గుప్త, డోర్ నం.4-342, 2వ అంతస్తు, పాత డైరీఫారం, ఆదర్శనగర్, విశాఖపట్నం-40.
ఫోన్: 9912882575.

# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఈనెల 18 నుండి ప్రారంభమైన పదవతరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. బుధవారం విలేఖరులడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన మండలంలో 5 కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని అన్నారు. మండలంలో బుధవారం 1085 మందికి గాను 1015 మంది హాజరుకాగా 70 మంది గైర్హాజరు అయ్యారని అన్నారు. గొడిచర్ల పరీక్షా కేంద్రంలో 262 మందికి గాను 242, వేంపాడు లో 235కి గాను 215, నక్కపల్లి హైస్కూలులో 116కి 101, గురుకుల పాఠశాలలో 260 మందికి 249, గురు స్కూల్‌లో 212కి 209 మంది పరీక్షలుకు హాజరయ్యారని అన్నారు. ఆయా కేంద్రాలకు ఛీఫ్ సూపరింటెండెంట్‌లుగా అప్పలరాజు, కె.ఎస్.ఆర్.కుమారి, బి.సత్యారావు, రామప్రతాపరావు, రాణి లలిత సత్తిబాబు తదితరులు పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించినట్లు ఎమ్.ఈ.వో.కె.నరేష్ అన్నారు.

# అవంతి గెలుపుకై 4వ వార్డులో ఇంటింట ప్రచారంలో ఇల్లాపు వెంకట్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపుకోసం విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ 4వ వార్డు మంగవారి పేటలో ఎన్నికలు ప్రచారంలో భాగంగా 10 వ రోజు కూడా ఇంటింటా తిరిగి వృద్ధులను ఆయా ఆయా వృత్తులు వారిని ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ 5ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం వివరించి ఆయన మళ్ళీ వస్తేనే ఈ మరిన్ని మంచి సేవలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన వలనే పేదలకు బడుగు బలహీనుల వర్గాల వారి మరింత న్యాయం జరుగుతుందని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్ఏగా అవంతిని గెలిపించాలని ఓటరును అభ్యర్థించారు.

# డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి మాజీ ఉపసర్పంచ్



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని ముషిడిపల్లి గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఉపసర్పంచ్ మతాల సూరిబాబు వైసీపీలో చేరారు. సూరిబాబుకి తారువ గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో సర్పంచ్ మతాల మధు సూర్యరావు ఎంపీటీసీ బొడ్డు అప్పారావు అధ్వర్యంలో వైసిపి కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు ఉన్నారు.

# దోసకాయలు ఎక్కువగా తింటే కిడ్నీలకు మంచిది కాదా



వేసవిలో చాలా మంది దోసకాయలు తింటారు. అదే విధంగా మామూలు రోజుల్లోనూ వీటిని తింటూనే ఉంటారు. వీటిని తినడం వల్ల దాహం తీరుతుంది. ఆకలిగా అనిపించదు. కడుపులో చల్లగా ఉంటుంది. అందుకే వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే వీటి గురించి కొన్ని షాకింగ్ విషయాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**డీహైడ్రేషన్..** దోసకాయ గింజలు ఫైబర్‌కి మూలం. మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉన్న కుకుర్బిటిన్ అనే సమ్మేళనం ఇందులో పుష్కలంగా ఉంటాయి. అయితే దోసకాయలో మూత్ర విసర్జన సమ్మేళన పరిమాణం తక్కువగా ఉంటుంది. కానీ, దోసకాయను ఎక్కువగా తీసుకుంటే అది శరీరంలోని నీటిని అధికంగా బయటకి పంపుతుంది. దీంతో డీహైడ్రేషన్ తలెత్తుతుంది.

**కిడ్నీలకు ప్రాబ్లమ్..** దోసకాయ పొటాషియానికి మంచి మూలం. ఇది రక్తపోటు సమస్యలను తగ్గిస్తుంది. కానీ, ఎక్కువగా తీసుకుంటే హైపర్ కలేమియా వంటి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్, కిడ్నీల ఆరోగ్యం పాడవ్వడం వంటి సమస్యలకి కారణమవుతుంది.

**ఈ దోసకాయలు అసలే వద్దు..** తాజాగా కట్ చేసిన దోసకాయలు కొన్నిసార్లు చేదుగా కూడా ఉంటాయి. ఎందుకంటే దోసకాయల్లో కుకుర్బిటాసిన్స్, టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనియోయిడ్ వంటి రసాయనాలు ఉండొచ్చు. ఇవి దోసకాయలను చేదుగా మారేలా చేస్తాయి. ఈ డేంజరస్ కెమికల్స్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాణాంతకమైన అలర్జీలను కలిగిస్తాయి.

**రక్తనాళాలపై ఒత్తిడి..** దోసకాయల్లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఇది నాళాలలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. ఇది గుండెకి రక్తాన్ని పంపింగ్ చేసే రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక ద్రవం తీసుకోవడం నాళాల ఒత్తిడిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకి కారణమవుతుంది.

**చివరిగా..** దోసకాయలు మంచివే. కానీ, అవి చేదుగా ఉన్నప్పుడు తినడం, తినాల్సిన వాటి కంటే ఎక్కువ తినడం వల్ల మంచి కంటే ఆరోగ్యానికి నష్టం జరుగుతుంది. ఇదే సూత్రం అన్ని ఆహార పదార్థాలకి వర్తిస్తుంది.

# పసుపు ఛాతీలో కఫాన్నితొలగించి, దగ్గును నివారిస్తుంది



ఛాతీ రద్దీ అనేది చాలా మందిని చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. కానీ తరచుగా దాన్ని ఎలా తొలగించాలి అనేది చాలా మందిని ప్రభావితం చేసే విషయం. అయితే ఆసుపత్రికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు

ఛాతీ రద్దీ సాధారణ రద్దీ కంటే చాలా తీవ్రమైన పరిస్థితి.దీనిని పరిష్కరించడానికి ఏమి చేయాలో తరచుగా గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఛాతీలో కఫం తరచుగా శ్వాసలోపం మరియు ఛాతీ నొప్పి యొక్క అసౌకర్యాన్ని తీవ్రతరం చేస్తుంది.

పసుపు ఇన్ని హెల్త్ కేర్ బెనిఫిట్స్ అందించేది మరేదీ లేదని చెప్పొచ్చు. ఇది విషానికి కూడా అనేక విధాలుగా సంక్షోభం అని చాలా మందికి తెలియదు. ఆరోగ్యానికి చేటు చేసే ఛాతీలో కఫాన్ని పోగొట్టుకోవడానికి పసుపును ఉపయోగించవచ్చు. ఛాతీ ఇన్ఫెక్షన్ల చికిత్సకు పసుపు ఉత్తమమైనది.

పసుపు ఆరోగ్య పరంగా అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కఫం కోసం పసుపును ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో గమనించాలి. గోరువెచ్చని నీటిలో ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మూడు నాలుగు రోజులు ఈ నీళ్ళు తాగితే కఫకట్టు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఛాతీలో ఏదైనా పెద్ద కఫాన్ని తొలగిస్తుంది.

పసుపులాగే అల్లం కూడా ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల కఫమే కాకుండా అనేక ఇతర వ్యాధులకు పరిష్కారాలు కనుగొనవచ్చు. ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ పవర్ చాలా ఉంది.

కావలసిన పదార్థాలు ఐదు లేదా ఆరు అల్లం ముక్కలు, ఒక టీస్పూన్ ఎండుమిర్చి, ఒక టీ స్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. నీటిని వేడి చేసి అందులో అల్లం వేసి మరిగించి వీలైనంత వరకు నీటిని వడకట్టాలి. తర్వాత అందులో కాస్త తేనె మిక్స్ చేసి తినాలి. ఇది ఛాతీలో కఫం వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్య సంరక్షణ మరియు అందం రెండింటికీ ఉపయోగించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కఫం చికిత్సకు కూడా ఉపయోగించవచ్చు. ఇది ఛాతీలో కఫం నుండి త్వరగా ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రమాదకరమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితికి ఇది త్వరిత పరిష్కారం.

ఆరోగ్య రక్షణ కోసం మరియు ఛాతీ రద్దీని తగ్గించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రతిరోజూ మీ బుగ్గలపై రుద్దండి. ఇది అన్ని కఫం మరియు జలుబు సమస్యలను నయం చేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుంది.

ఇది కాకుండా, ఛాతీలో కఫం వదిలించుకోవడానికి పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే పద్ధతులు అనడంలో సందేహం లేదు.

మరొక పరిష్కారం ఆవిరి పట్టుకోవడం. ఇది మనమందరం చేసే పని, కానీ మనం కొద్దిగా భిన్నమైన రీతిలో ఆవిరిని పట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం. ఆవిరి పట్టాలంటే కొద్దిగా కర్పూరం తులసిని ఐదు కప్పుల నీళ్లలో వేసి ఆవిరి మీద ఉడికించాలి. ఇది కఫాన్ని వదులుతుంది. ఈ ఆవిరి సంగ్రహణ పెద్ద అస్థిరమైన కఫాన్ని కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

# రోజుకు ఎన్ని నీళ్లు తాగాలో..



మనం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి రో జూ తగినంత నీరు తాగడం తప్పనిసరి. నీరు మనల్ని హైడ్రేట్‌గా ఉంచి, శరీరంలోని మురికిని తొలగించడంలో సహాయపడు తుంది. అయితే, శరీరాన్ని శుభ్రపరచడానికి ఎంత నీరు త్రాగాలి? అనే ప్రశ్నకు చాలా మంది దగ్గర సమాధానం ఉండదు. నీరు తక్కువగా తాగినా? ఎక్కువగా తీసుకున్నా.. ఆరోగ్యానికి నష్టం జరిగే అవకాశం ఉంది.

సరిపడా నీళ్లు తాగితే.. ఈ లాభాలు ఉంటాయి. నీరు శరీరంలో అనేక విధులు నిర్వహిస్తుంది. కణాలకు పోషణ, ఆక్సిజన్ పంపిణీ చేస్తుంది. మూత్రాశయం, శరీరం నుండి మురికిని (బాక్టీరియా, టాక్సిన్స్) తొలగిస్తుంది. సరైన జీర్ణక్రియ మలబద్ధకాన్ని నివారిస్తాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీర భాగాలు, కణజాలాలను రక్షిస్తుంది. సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేస్తుంది. సరిపడా నీళ్లు తాగకపోతే నష్టాలు. కిడ్నీ సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ సమస్య, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సంబంధమైన సమస్యలు, శరీరం తాజాదనాన్ని కోల్పోవడం, అధిక బరువు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు మొదల్కొన సమస్యలు ఎదురవుతాయి.

**నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వచ్చే నష్టాలు..**

మీరు నీరు ఎక్కువగా త్రాగితే, అది ఓవర్‌హైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీని వల్ల తరచుగా మూత్రవిసర్జన, శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లేకపోవడం, వికారం, చేతులు, కాళ్ల రంగులో మార్పు, కండరాల తిమ్మిరి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు ఉన్నాయి.

**ఎన్ని నీళ్లు తాగాలి..**

మన వయస్సు, శారీరక శ్రమ, జండర్, ఉష్ణోగ్రత, శరీర బరువుపై మనం ఎన్ని నీళు తాగాలో ఆధారపడి ఉంటుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పేర్కొంది. ప్రతి గంటకు 2 నుంచి కప్పుల నీరు త్రాగాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. వాతావరణం వేడిగా ఉంటే, వారు వ్యాయామం చేస్తుంటే వాటర్ క్వాంటిటీ ఇంకా పెంచాలి. ఒక ఆరోగ్యకరమైన మనిషి ఒక రోజులో 2-3 లీటర్ల నీరు త్రాగాలి.

**మీ యూరిన్‌ను టెస్ట్ చేయండి..**

మన యూరిన్ రంగు.. మన ఆరోగ్యం గురించి చెబుతుంది. మన యూరిన్ ముదురు రంగులో ఉంటే.. అది డీహైడ్రేషన్‌కు సంకేతం. అదే సమయంలో, తరచుగా క్లియర్‌గా యూరిన్ వస్తే.. ఓవర్-హైడ్రేషన్‌కు కారణం.

# జుట్టు పెరగడానికి మరియు చుండ్రు తగ్గించడానికి జుట్టుకి గ్లిజరిన్ ఎలా ఉపయోగించాలి

గ్లిజరిన్ బ్యూటీ కేర్ ప్రొడక్ట్స్ లో ఉపయోగించే ఒక గొప్ప పదార్థం. ఇది షాంపూలు, కండిషనర్లు, సబ్బులు, బాడీ లోషన్లు మొదలైన వాటిలో కూడా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. గ్లిజరిన్ వాతావరణం నుండి తేమను తీసి జుట్టులో ఉంచడానికి సహాయపడుతుంది.

గ్లిజరిన్ స్కాల్ప్‌కు తేమను అందించి, ఆరోగ్యవంతమైన జుట్టును ప్రోత్సహిస్తుంది. పొడి మరియు దురద స్కాల్ప్ కోసం ఇది విలువైనది. గిరజాల మరియు మందపాటి జుట్టుతో సహా అన్ని రకాల జుట్టుకు గ్లిజరిన్ అనుకూలంగా ఉంటుంది.

జుట్టుకు గ్లిజరిన్ ప్రయోజనాలు తేమను నిలుపుకుంటుంది - చర్మం వలె, జుట్టుకు తేమ అవసరం. గ్లిజరిన్ జుట్టు మరియు స్కాల్ప్ హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది వాతావరణం నుండి తేమను జుట్టులోకి లాగడం ద్వారా జుట్టును మృదువుగా మరియు తేమగా చేస్తుంది. జుట్టు పొడవును మెరుగుపరుస్తుంది - గ్లిజరిన్ జుట్టును బాగా హైడ్రేట్ చేస్తుంది కాబట్టి, ఇది విరిగిపోకుండా చేస్తుంది మరియు జుట్టు పొడవును పెంచుతుంది.

జుట్టు కోసం గ్లిజరిన్ యొక్క ప్రయోజనాలు తల దురదను నివారిస్తుంది - గ్లిజరిన్‌ను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల తల పొడిబారడం మరియు దురదను నివారించవచ్చు. చుండ్రును నివారిస్తుంది- చుండ్రు అనేది చాలా మందికి సాధారణ సమస్య. మీరు చుండ్రును వదిలించుకోవడానికి గ్లిజరిన్ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. స్ప్లిట్ ఎండ్‌లను నివారిస్తుంది - గ్లిజరిన్ ఆధారిత హెయిర్ స్ప్రేని రోజూ ఉపయో గించడం వల్ల చివర్లు చీలిపోవడాన్ని నివారించవ చ్చు. జుట్టుకు పోషణ కోసం హెయిర్ వాష్ తర్వాత గ్లిజరిన్ హెయిర్ స్ప్రేని ఉపయోగించండి.

గ్లిజరిన్ హెయిర్ స్ప్రే ఈ హెయిర్ స్ప్రే చేయడానికి మీకు స్ప్రే బాటిల్, నీరు, రోజ్ వాటర్, ఎసెన్షియల్ ఆయిల్ మరియు గ్లిజరిన్ అవసరం. కంటైనర్‌లో 1/4 వంతు నీరు నింపి, 1/2 కప్పు రోజ్ వాటర్ వేసి, 2-3 చుక్కల



ఎసెన్షియల్ ఆయిల్ వేసి, 2 టేబుల్ స్పూన్ల గ్లిజరిన్ వేసి బాగా షేక్ చేయండి. మీ జుట్టును తడి చేసి, మీ జుట్టు మీద అప్లై చేయండి మరియు మీ జుట్టును దువ్వెన చేయండి. ఇలా చేయడం వల్ల పొడిబారిన మరియు చిట్లిన జుట్టుకు పోషణ లభిస్తుంది. మీకు ఆయిల్ స్కాల్ప్ ఉంటే, మీ జుట్టు పొడవు మరియు చివర్లలో మాత్రమే ఉపయోగించండి.

గ్లిజరిన్ మరియు గుడ్డు హెయిర్ మాస్క్ దీని కోసం మీకు ఒక గుడ్డు, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్ అవసరం. అన్ని పదార్థాలను కలపండి మరియు హెయిర్ బ్రష్‌ని ఉపయోగించి జుట్టుపై సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును బాగా కడగాలి.

కండీషనర్‌కు గ్లిజరిన్ జోడించండి 100ml సీసా కండీషనర్‌కు 20ml గ్లిజరిన్ జోడించండి. బాటిల్‌ని బాగా కదిలించి కలపాలి. ఎప్పటిలాగే మీ జుట్టుకు కండీషనర్ ఉపయోగించండి. జుట్టును సమర్థవంతంగా హైడ్రేట్ చేయడానికి కండీషనర్‌ను కడిగే ముందు ఎల్లప్పుడూ కనీసం 3-4 నిమిషాలు వేచి ఉండండి.

గ్లిజరిన్ మరియు తేనె మాస్క్ సమాన పరిమాణంలో తేనె మరియు గ్లిజరిన్ కలపండి. హెయిర్ బ్రష్ ఉపయోగించి జుట్టుకు సమానంగా వర్తించండి. 30 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు మృదువైన మరియు మృదువైన జుట్టును పొందవచ్చు.

అలోవెరా, గ్లిజరిన్ ఇది మీ జుట్టుకు చికిత్స చేయడానికి గ్లిజరిన్‌ని ఉపయోగించే మరొక మార్గం. ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్‌లో 2 టేబుల్ స్పూన్ల కలబంద జెల్ మిక్స్ చేసి 3-4 నిమిషాల పాటు తలకు మృదువుగా మసాజ్ చేయండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పరిమాణం పెరుగుతుంది.

కాస్టర్ ఆయిల్ మరియు గ్లిజరిన్ ఆముదం మరియు గ్లిజరిన్ యొక్క పోషక లక్షణాలతో, ఈ మాస్క్ మీ జుట్టును మృదువుగా మరియు తేమగా ఉంచుతుంది. గ్లిజరిన్ మరియు ఆముదం ఒక్కొక్కటి 5 టేబుల్ స్పూన్లు తీసుకుని బాగా కలపాలి. జుట్టు పొడవు మీద దీన్ని వర్తించండి. 20 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

రోజ్మేరీ ఆయిల్ మరియు గ్లిజరిన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఇది సహజమైన మార్గం. 2 కప్పుల నీటిని తీసుకోండి, కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ మరియు 2 టీస్పూన్ల గ్లిజరిన్ జోడించండి. స్ప్రిట్జర్ బాటిల్‌లోకి మార్చండి మరియు దానిని తలపై పూయండి. వెడల్పాటి పంటి దువ్వెనతో జుట్టును దువ్వండి. షాంపూ ఉపయోగించకుండా ఒక గంట తర్వాత మీ జుట్టును కడగాలి. జుట్టు పెరుగుదలను వేగవంతం చేయడానికి వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేయండి.

గ్లిజరిన్, తేనె, గుడ్డు, ఆముదం, కొబ్బరి నూనె మరియు ఆలివ్ ఆయిల్ మాస్క్ డ్రై మరియు డ్యామేజ్డ్ హెయిర్‌కి ఇది పోషకమైన హెయిర్ మాస్క్. 2 టేబుల్ స్పూన్ల ఆముదం, 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ గ్లిజరిన్, 1 గుడ్డు మరియు 1 టీస్పూన్ తేనె మిక్స్ చేసి తలకు మరియు జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను బాగా కడగాలి.

# యాపిల్ సైడర్ వెనిగర్ తాగుతున్నారా..



యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. అయితే, దీనిని తీసుకోవడం వల్ల జంతువులు, మనుషులల్లో ఎన్నో ఎఫెక్ట్స్ ఉంటాయి.

యాంటి మైక్రోబియల్ బెనిఫిట్స్..

చాలా రోజుల నుండి ACV దాని యాంటీ మైక్రోబయల్ లక్షణాల కోసం వాడతారు. అయితే ఇటీవలి అధ్యయనాలు ఈకోలి వంటి బ్యాక్టీరియాను తగ్గించడంలో ప్రభావాన్ని చూపిస్తాయి. అయినప్పటికీ అంటువ్యాధులను తగ్గించడంలో ఇదొక్కటే పరిష్కారం కాదని కూడా అధ్యయనం చెబుతోంది.

**బరువు తగ్గతారా..**

ACV బరువు తగ్గిస్తుందని ఎక్కడ నిర్ధారణ కాలేదు. కానీ, కొన్ని అధ్యయనాలు ACV గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, లిపోలిసిస్ పెరుగుదల అంటే కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావిం చేస్తాయి. అయినప్పటికీ ఆహారం, వ్యాయామం లేకుండా ACV మాత్రమే తీసుకుంటే లాభం లేదు.

ACV నష్టాలు..

ACVలో అధికంగా ఆమ్లత్వం ఉంటుంది. ఈ కారనంగా గర్భిణీ, పాలిచ్చే తల్లులకి అంత మంచిది కాదు. దంతాలలో ఉండే ఎనామెల్‌కి అస్సలు మంచిది కాదు. దీనిని తీసుకున్న తర్వాత దంతాల ఎనామెల్‌కి నష్టం జరిగిందని ఎలుకల్లో చేసిన అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ.. మనుషులపై చేసిన ఏ పరిశోధన నిరూపించలేదు. ACVని డైరెక్ట్‌గా ఎప్పుడు తీసుకోకూడదు. ఓ గ్లాస్ నీటిలో కొద్ది పరిమాణంలో కలిపి దానిని మాత్రమే తాగాలి.

**జీర్ణ సమస్యలు..**

కొద్ది మందికి ACV తీసుకోవడం వల్ల అజీర్ణ సమస్యలు కారణమవుతుంది. వారికి వికారంగా అనిపిస్తుంది. అందుకే తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తీసుకోవాలంటే..**

ACVలో ఎక్కువగా ఆమ్లత్వం ఉంటుంది. కానీ, దీని వల్ల కొంతమందికి ఇబ్బంది కలుగుతుంది. అయితే నీటిలో కలిపి తాగితేనే మంచిది.

1 స్పూన్ ఫుల్ ACVని ఓ గ్లాసు నీటిలో కలపండి. భోజనానికి 15 నుంచి 20 నిమిషాల ముందు దీనిని తాగడం మంచిది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు?



జొన్న రొట్టెలు ఆరోగ్యానికి మంచివంటారు. మన భారతదేశంలో జొన్నలను బాగానే పండిస్తుంటారు. గతంలో కంటే ఈ మధ్య కాలంలో జొన్న రొట్టెలను తినేవారి సంఖ్య పెరిగిపోయింది. ఎందుకంటే జొన్నల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చపాతీ మాత్రమే తినేవాళ్లు ఇప్పుడు జొన్న రొట్టెలను తినేందుకు ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం అనే చెప్పాలి. జొన్న రొట్టెల వల్ల ఎముక బలంగా ఉంటాయి. జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జొన్నల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల చెడు కోలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దాని వల్ల గుండె జబ్బులు రాకుండా స్ట్రోక్ రాకుండా ఉంటాయి. అందుకు క్రమం తప్పకుండా జొన్న రొట్టెలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**జొన్నరొట్టెలతో ప్రయోజనాలు:**

జొన్నల్లో గ్లూటెన్ ఉండదు.

ఫైబర్ అధికంగా ఉంటుంది.

రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే గుణం ఉంది.

జొన్నల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది.

ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 వంటివి ఉండటం వల్ల ఎముకలకు ఎంతో బలం.

బరువు తగ్గాలనుకునేవారికి జొన్నలు ఎంతో ఉపయోగకరం.

మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

జొన్న రొట్టె గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది.

రక్త ప్రసరణ మెరుగు పడుతుంది.

జొన్నల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉండే విధంగా చేస్తుంది. అలాగే రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత నుంచి బయటపడవచ్చు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్..**

జొన్నలతో డయాబెటిస్ ఉన్నవాళ్లకు షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జొన్న రొట్టె డయాబెటిస్ వాళ్లకు ఎంతో మేలు చేస్తుంది. జొన్నల్లో ప్రోటీన్స్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటు గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

## గెడ్డ పూడికలు తీయిస్తున్న పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ & 22వవార్డు అధ్యక్షులు పీతల గోవింద్ బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో మంగాపురం కాలనీలో గల వార్డుల పర్యటనలో భాగంగా స్థానిక నివాసతుల ఫిర్యాదు మేరకు, జీవీఎంసీ సిబ్బందితో మాట్లాడి గెడ్డ పూడికలను దగ్గరుండి తీయించడం జరిగింది. స్థానిక నివాసతులు పీతల గోవింద్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పీతల గోవింద్ స్థానికులకు సదా మీ సేవలో ఉంటాను అంటూ మాట ఇవ్వటంతో స్థానికులు మరింత సంతోషించారు.

## విశాఖ దక్షిణంలో మేయర్ ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రచారాన్ని మొదలు పెట్టారు. తొలుత వన్‌టౌన్‌లోని దుర్గాలమ్మ గుడి వద్ద వైసీపీ నేతలంతా పూజలు చేశారు. అనంతరం ఆ ప్రాంత వాసులతో మేయర్ సహా వైసీపీ నతేలంతా మాట్లాడారు. వాసుపల్లి ఎమ్మెల్యేగా ఈ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో గుర్తు చేశారు. సీఎం జగన్ సహకారంతో సంక్షేమం, అభివృద్ధి రెండూ ఒకేలా చూపించారని తెలియజేశారు. అభివృద్ధి కావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటెయాలన్నారు. వైసీపీ అంటే ప్రతిపక్ష కూటమికి భయం పట్టుకుందన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, వైసీపీ దక్షిణ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్, ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం అదిరిపోవాలి : వైవీ

### గాజువాకలో ముఖ్య సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రచారం అదిరిపోవాలని ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయన గాజువాకలోని బెస్ట్ వెస్ట్రన్ రామచంద్ర హోటల్‌లో బుధవారం ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ కూడా అప్పుడే ఇడుపులపాయలో ఎన్నికల శంఖారావం పూరించేశారని, ఈ నేపథ్యంలో ఇక్కడి నేతలు కూడా ఇంటింటికీ తిరిగి వైసీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడితే సమష్టిగా పోరాడితే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చన్నారు. సీఎం జగన్ చొరవతోనే విశాఖ అంతలా అభివృద్ధి చెందిందన్నారు. జీవీఎంసీ పరిధిలోనే ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మరికొన్ని ప్రాజెక్టులు నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డితో పాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోర్టులో అఖిల భారత ద్రోహ నిరసన దినాన్ని పాటించిన కార్మిక సంఘాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మేజర్ పోర్ట్స్ మరియు డాక్ వర్కర్స్ ఫెడరేషన్ల నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు విశాఖపట్నం పోర్ట్ ఉద్యోగులు ఇండియన్ మేజర్ పోర్ట్స్ యాజమాన్యాల వేతన సవరణ విధానాన్ని నిరసిస్తూ బుధవారం పోర్టు ఎ ఓ బి ముందు ద్రోహ దినాన్ని పాటించి నిరసన తెలిపారు.

విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 2022 జనవరి నుండి అమలులోకి వచ్చే మేజర్ పోర్ట్స్‌లోని క్లాస్ - సి & డి ఉద్యోగుల వేతన సవరణ పరిష్కారాన్ని వెంటనే ముగించాలని డిమాండ్ చేస్తున్నా యాజమాన్యాలు నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికి 27 నెలల వ్యవధిలో 8 దఫాలు చర్చలు జరిగినా పురోగతి లేదని అన్నారు. క్లాస్ - సి & డి ఉద్యోగులకు వేతన పెంపును నిరాకరించడానికి ఇండియన్ పోర్ట్ మేనేజ్‌మెంట్ అశాస్త్రీయమైన మరియు నిరాధారమైన వాదనల నుండి వెనక్కి తగ్గాలని అన్నారు. క్లాస్-సి & డి పోర్ట్ ఉద్యోగులకు న్యాయమైన మరియు సహేతుకమైన వేతన పెంపును నిరాకరించడానికి మంత్రిత్వ శాఖ కార్మిక వ్యతిరేక మరియు అనైతిక ముందస్తు షరతులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మేజర్ పోర్ట్స్‌లోని క్లాస్ - సి & డి ఉద్యోగుల కష్టపడి సంపాదించిన మరియు స్థిరపడిన వేతన వ్యవస్థను దెబ్బతీసేందుకు ఉద్దేశించిన అన్ని ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో డి. కె. శర్మ, పద్మనాభ రాజు (సీఐటీయూ), చందు (ఎన్‌పిటిఈ), కనకరావు (జనతా పోర్ట్స్), ఏఐటీయూసీ నుంచి ఆర్ రమనబాబు, పోతన్న, సత్తిరాజులు, కోటేశ్వరరావు, ప్రకాష్, జి.చిన్నారావు, ఎ. సత్యానందరావు, పెన్షనర్ అసోసియేషన్ నేత పి.ఎస్. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14లోగా ఓటు కోసం ధరఖాస్తు



**విజయనగరం:** ఏప్రెల్ 14వ తేదీ లోగా కొత్తగా ఓటు నమోదు కోసం ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. ఇలా వచ్చిన దరఖాస్తులను 25వ తేదీలోగా పరిశీలించి, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 14 తరువాత కూడా ఓటుకోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని పరిశీలించి ఓటు హక్కు కల్పించేందుకు పరిపడా సమయం ఉండదని ఆమె స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించారు. ఈ వారంలో వచ్చిన ధరఖాస్తుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు చేసే ఖర్చు అంతా పార్టీ ఖాతాలోకి వెళ్తుందని, నామినేషన్లు వేసిన తరువాత అభ్యర్థుల ఖాతాలో లెక్కిస్తారని చెప్పారు. ర్యాలీలు, ప్రదర్శనలు, ఇంటింటి ప్రచారం, పాంప్లేట్ల పంపిణీకి కూడా అభ్యర్థులు సంబంధి ఆర్‌ఓల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రెండు మూడు రోజులకు ముందే ధరఖాస్తు చేయాలని, వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాల్లో ఇచ్చే ప్రకటనలు, నిబంధనలు, వాటి ధరలను కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఆర్‌ఓలు మురళీకృష్ణ, నూకరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకర్, రాజకీయ పార్టీలనుంచి రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నర్సింహరావు, సోములు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ఎన్ఫోర్స్‌మెంట్ టీములతో కలెక్టర్ కార్యాలయములో వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమీక్షించారు.

ఎన్ఫోర్స్‌మెంట్ టీములు తనిఖీలు చేయవలసినదిగా మరియు ఎలక్షన్ నియమావళి ఉల్లంఘన చేసినట్టు గ్రహించిన మరియు చుసిన అనగా డబ్బు, మద్యం మరియు డ్రగ్స్ విషయంలో కఠినముగా పనిచేయాలి అని ఆదేశాలు ఇస్తూ, ఎక్కువ ఎలక్షన్ నియమావళి ఉల్లంఘన కేసులు నమోదు అయ్యేలా చూడాలని తూర్పు నియోజకవర్గం ఎన్ఫోర్స్‌మెంట్ టీములకు ఆదేశములు జారి చేశారు. ఇందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కూడా సూచించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలోని తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎం.సి.సి పనితీరు మెరుగుపడాలని సూచించారు. నగదు, డ్రగ్స్, వస్త్రాలు, ఇతర వస్తువులన్నీ సీజర్స్ కిందకి వస్తాయని గుర్తుచేశారు. రాబోయే శుక్రవారం నాటికి ఎలక్షన్ నియమావళి ఉల్లంఘన (సీజర్స్) కేసులు ఎక్కువగా నమోదయ్యేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు మరియు సీ - విజిల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై 100 ని॥లలో పరిష్కారం చూపాలన్నారు. అనుమతులు లేని సమావేశాలు, లౌడ్ స్పీకర్లపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్, ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, కంట్రోల్ రూమ్ అండ్ కాల్ సెంటర్, సి-విజిల్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహం ఊరేగింపు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయం వద్ద విఘ్నేశ్వరపూజ శుద్ధ పుణ్యాహవాచనం, సకల దేవత మండపారాధన, రుద్ర హోమం, జలాధివాసనం, క్షీరాధివాసనం, ధాన్యాధివాసనం, పుష్పాధివాసము, 108 కలశ స్థాపన, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎం.వీరభద్రరావు (అబ్బులు), ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాండ్రంకి సత్యారావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, కుంచా చిన్నూ, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ వైర్ ముట్టుకున్నా షాక్ కొట్టని పరికరం

### డైట్ కళాశాల విద్యార్థినుల అద్భుత ఆవిష్కరణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మన ఇంట్లో చిన్నపిల్లలు పొరపాటున ఎలక్ట్రిక్ వైర్‌లు, సాకెట్స్ ముట్టుకుని షాక్‌కు గురి అవుతుంటారు. ఇటువంటి సంఘటనలలో ప్రాణాపాయ స్థితికి చేరుకోవడం, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపారు స్థానిక డైట్ కళాశాలలో రెండవ సంవత్సరం ఈ.సి.ఈ చదువుతున్న నాళం హేమలత, రెడ్డి అలేఖ్య, ఆడారి అమృత, మెట్ట ఝాన్సి లక్ష్మి. వివరాలలోకి వెళితే చిన్నపిల్లలు కానీ, మనము కానీ ఈ పరికరానికి అమర్చిన సెన్సార్ ద్వారా కరెంట్ వైర్ ముట్టుకోగానే సెన్సార్ అక్టివేట్ అయ్యి విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తుందని ప్రాజెక్ట్



ఇంజనీర్ భమిడిపాటి శేషగిరి రావు తెలిపారు.

**ఈ పరికరం తయారు చేయడానికి ఉపయోగించిన పరికరాలు:** ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్, 12ఓల్ట్స్ పవర్ సప్లయ్, సర్క్యూట్ బ్రేకర్, బల్బ్, వైర్ వాడినట్లు ఈ పరికరం తయారు చేయడానికి కేవలం 400 ఖర్చు చేసినట్లు విద్యార్థినులు తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ పరికరం ఎంతగానో ఉపయోగ పడుతుంది అని విద్యార్థులను ప్రశంసించారు. ఈ ప్రాజెక్ట్ గైడ్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.వీర్రాజు ఉన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, ఈ. సి. ఈ విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ, డీన్ అకాడమిక్ డాక్టర్ కె.పార్వతి పాల్గొన్నారు. ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ చేసే బి.శేషగిరి రావును అభినందించారు. ఈ పరికరాన్ని ఇంట్లో స్విచ్ బోర్డ్‌కి కనెక్ట్ చేసి వాడుకోవచ్చు. ఈ పరికరం ప్లగ్ పాయింట్‌కి కనెక్ట్ చేయడం ద్వారా షార్ట్ సర్క్యూట్ అయినా లేక తడి చేత్తో పట్టుకున్నా ఆటోమేటిక్‌గా పవర్ సప్లయ్ ఆగిపోయి షాక్ కొట్టకుండా కాపాడుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్ భమిడిపాటి శేషగిరి రావు తెలిపారు.

## పాత డైరీ ఫారం పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవ జాతర మహోత్సవాల్లో పాల్గొన్న ఎంవీవీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భక్తులకు కల్పవల్లిగా, కోరిన కోరికలు తీర్చే ఆరాధ్య దేవతగా విశాఖ స్థానిక జీవీఎంసీ 10వ వార్డు పాత డైరీ ఫారం వద్ద పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవ నవరాత్రి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి వేకువజాము నుండి సహస్ర కుంకుమార్చనలు, అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీవీకి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బోండా శ్రీనివాసరావు, కనకరాజు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కేసిన రెండున్నరేళ్ల చిన్నారి సిద్ధి



**భోపాల్:** ప్రపంచంలోనే అతి ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండున్నరేళ్ల వయసున్న బాలిక అధిరోహించి సరికొత్త రికార్డు సృష్టించింది. పెద్ద పెద్ద వాళ్లే అక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోలేక చేతులెత్తేస్తే, భోపాల్‌కు చెందిన సిద్ధి మిశ్రా (రెండున్నరేళ్లు) చిన్నారి అలవోకగా ఎక్కేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్‌ను పూర్తి చేసిన అతి పిన్న వయస్కురాలుగా సిద్ధి మిశ్రా రికార్డు సృష్టించింది. ఎక్స్‌పెడిషన్ హిమాలయా.కామ్ ప్రైవేట్ లిమిటెడ్ జారీ చేసిన సర్టిఫికేట్ ప్రకారం చిన్నారి సిద్ధి మిశ్రా తన తల్లిదండ్రులు భావ దేహరియా, మహిమ్ మిశ్రాతో కలిసి మార్చి 22న ఎవరెస్ట్ బేస్ క్యాంప్ EBC ట్రెక్‌ను పూర్తి చేసింది.

దీంతో భారతదేశంలోనే అతి చిన్న వయసులో ఎవరెస్టు పర్వత బేస్ క్యాంపు పైకి ఎక్కిన చిన్నారిగా సిద్ధి మిశ్రా రికార్డు సృష్టించింది. చిన్నారి సాధించిన ఈ అరుదైన ఘనతకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. చిన్నారి, ఆమె తల్లిదండ్రులు భావ దేహరియా, మహిమ్ మిశ్రాతో కలిసి మార్చి 12వ తేదీన నేపాల్‌లోని లుక్లా మీదుగా ఈ సాహస యాత్ర ప్రారంభించారు. అలా పది రోజుల వ్యవధిలో 53 కిలోమీటర్ల దూరం పూర్తి చేసి లక్ష్యాన్ని చేధించారని ఎక్స్‌పిడిషన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నబిన్ ట్రిటల్ తెలిపారు. ఎక్స్‌పెడిషన్ హిమాలయాతో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్‌ను పూర్తి చేసిన అతి పిన్న వయస్కురాలిగా సిద్ధి మిశ్రాను ప్రకటించారు.

కాగా ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (ఈబీసీ) సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉంది. ఈబీసీకి చేరుకోవడం అంత తేలికైన పని కాదని చిన్నారి తల్లి భావా దేహరియా అన్నారు. తమ కుమార్తెతో పాటు ఎవరెస్టు అధిరోహించడంపై సంతోషం వ్యక్తం చేశారు భావా. సిద్ధి తల్లి భావా దేహరియా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని ఇది వరకు అధిరోహించారు. మే 22, 2019న ఈ ఘనతలను ఆమె సాధించారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాకు చెందిన భావా దేహరియా చిన్నతనం నుంచి తన గ్రామం టామియా చుట్టూ ఉన్న కొండలను స్కేలింగ్ చేయడం ప్రారంభించింది. అలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిఖరాలను స్కేలింగ్ చేయాలనే అభిరుచిని పెంచుకుంది.

## విశాఖ తూర్పులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే మా లక్ష్యం : గొలగాని శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు డ్రైవర్స్ కాలనీ, 28వ బూత్ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. వార్డులో ప్రతిగడపకు వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో చేసిన మంచిని, అభివృద్ధిని వివరిస్తూ మరొకసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలి అని చెప్పి అలాగే తూర్పు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న 'ఎంవీవీ సత్యనారాయణని' మరియు విశాఖ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న 'బొత్స ఝాన్సీని' అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

# ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు వేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘంకి శుభోదయం అంటూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు జూనియర్ కళాశాల మైదానంకి వాకింగ్‌కి వచ్చిన ఉద్యోగులు, మేధావులు, యువత, స్థానిక ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను కనుక్కొని వచ్చే సాధారణ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరుకోవడంతో పాటు పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలలో స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ వైసీపీకి మద్దతుగా నిలవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే వార్డుల్లోకి ప్రయాణమై పట్టణ ప్రజలను కలుసుకుంటున్న వైసీపీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు 2024 ఎన్నికల కురుక్షేత్రంలో వైసీపీ విజయబావుటా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ వార్డుల్లో కింద స్థాయి కార్యకర్తల మొదలు నియోజకవర్గ స్థాయి నాయకులు వరకు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ వారితో కలిసి ప్రజలను కలుసుకుని ఎన్నికల సమరంలో పార్వతీపురం నియోజకవర్గము నుంచి అత్యధిక మెజారిటీ సాధించాలన్న కృతనిశ్చయంతో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్తూ వైసీపీ భారీ విజయం సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం పురపాలక సంఘం బెలగాం ప్రాంతం పరిధిలో గల 14, 15 & 17వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే జోగారావు ఓటరు మహాశయులను క్షేత్రస్థాయిలో కలుసుకుని మీకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగితేనే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని, ఏ ఒక్క కుటుంబానికి కూడా కనీసం ఏ ఒక్క మేలు జరగకుండా లేనేలేదని, కావున ప్రజలందరూ కూడా విజ్ఞతతో ఆలోచించి మన వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ తెచ్చుకోవాలని ఎమ్మెల్యేగా తనకు రెండవ సారి మరో అవకాశం కల్పించి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు మీరంతా తోడ్పాటును అందించి తద్వారా వైయస్ జగన్‌ని సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహసారధులు, సచివాలయం కన్వీనర్లు, స్థానిక ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొణతాలకు మద్దతుగా సినీ నటుడు పృథ్వి ఎన్నికల ప్రచారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సినీ నటుడు పృథ్వి బుధవారం అనకాపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు మద్దతుగా అయన పట్టణంలోని ఉడ్‌పేట, బాలాజీ రావుపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి రామకృష్ణను గెలిపించాలని కోరారు. గాజు గ్లాసును చేత్తో పట్టుకొని చూపిస్తూ గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సిద్ధం అనటం దేనికి ఓడిపోవడానికా? అంటూ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి వాడుకొని వదిలేయడం అలవాటని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదు అన్నారు. జనసేన టిడిపి బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని జోశ్యం చెప్పారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు నిర్వహించిన అనుభవం అవగాహన కలిగిన నేత రామకృష్ణ అని కొణతాలను కొనియాడారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వికి పెద్ద ఎత్తున మహిళలు, యువకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దూలం గోపి, మల్ల శ్రీను, తాడి రామకృష్ణ, ప్రజలు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం అంటూ ప్రజల ముందుకు వస్తున్న జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):గత ఎన్నికల సందర్భంగా ఊరూ వాడా తిరిగి ఒక్క ఛాన్స్ ఇమ్మని ప్రాధేయపడితే రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ, అప్పటికే సిబిఐ, ఈడి కేసులు ఉన్నప్పటికీ రాజశేఖర్ రెడ్డి కుమారునిగా ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలపై మోయలేని భారాలు వేసి, ఐదు సంవత్సరాలు పరదాలు చాటున హెలికాప్టర్‌లో తిరిగి ఎన్నికలకు సిద్ధం అంటూ బస్సు యాత్రలు చేసి మరలా ప్రజలను మోసగించడానికి వస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్‌పై విరుచుకుపడ్డారు. పది లక్షల కోట్లు అప్పులు చేసి 2లక్షల 38 వేల కోట్ల సంక్షేమ పథకాలకు అమలు చేశామని చెప్తున్నా జగన్ రెడ్డి, పన్నులు ఎందుకు పెంచినట్లు అని వెంకటరావు ప్రశ్నించారు. ఇంటి పన్నులు ప్రతి సంవత్సరం 15 శాతం పెంచి ప్రజల నెత్తిన 1200 కోట్లు వేశారని, ఆర్టీసీ చార్జీలు పెంచి 600 కోట్లు, 9 సార్లు కరెంటు చార్జీల పెంచి 70 వేల కోట్లు ప్రజలపై రుద్దారని, పెట్రోల్ డీజిల్ ధరలు దేశంలోనే ఎక్కువ రేట్లకు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే వసూలు చేయడం చూస్తున్నామని, రవాణా చార్జీలు పెరిగిపోవడంతో నిత్యవసర వస్తువుల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని, జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చినందువల్ల ఓట్లు వేసిన ప్రజలపై పగబట్టినట్టు పన్నులు వేసి పగ సాధిస్తున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. మరొకసారి జగన్‌కి ఓటు వేస్తే చెత్త పన్ను ముక్కిపిండి వసూలు చేస్తారని, మరో ఐదు సంవత్సరాలు 1000 రూపాయలు ఉన్న ఇంటి పన్నుకు 5000 రూపాయలు వసూలు చేస్తారని, అలాగే సమగ్ర భూ సర్వే పేరుతో ఇప్పటికే ప్రజల భూముల్లో సర్వే రాళ్లపై జగన్ ఫోటో వేసుకున్నారని, పట్టాదారు పుస్తకాల్లో జగన్ ఫోటో, పిల్లలు బ్యాగులు, వస్తువులపై కూడా జగన్ ఫోటో లేకుండా ఏ ఒక్క దానిని వదలడం లేదని, రంగులు పిచ్చి పరకాష్టకు చేరిందని, ఈ పిచ్చి వల్ల ప్రజాధనం సుమారు 4 వేల కోట్లు దుర్వినియోగం చేశారని తెలియజేశారు. ఇంతే కాకుండా ప్రజల ఆస్తులకు రక్షణ లేదని, భూ కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, హత్యలు మునుపెన్నడూ లేని విధంగా ఈరోజు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో చూస్తున్నామని వెంకటరావు అన్నారు. నవరత్నాలు నవ మోసాలుగా బటన్ నొక్కడం కార్యక్రమంలో చూస్తూనే ఉన్నామని, ఇటీవలే డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ విషయంలో ఫిబ్రవరి మాసంలో బటన్ నొక్కితే డ్వాక్రా గ్రూపుల్లో నేటికీ వారి అకౌంట్లో జమ కావడం లేదని, మార్చిలో చేయూత కార్యక్రమంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోందని, ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత, ఇటువంటి నయవంచకుడి నుండి నిరంకుశ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కావాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు వెంకటరావు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో భరణికాన శ్రీనివాసరావు, పిల్లా తారకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్క్సకు ఇసుక సమస్యను పరిష్కరించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిల్డింగ్ వర్క్సకు ఇసుక మంజూరు చేసి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తు బుధవారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిల్డింగ్ వర్కర్స్ పెద్ద ఎత్తున అందోళన చేశారు. 'తిండి అయినా పెట్టండి పని అయినా చూపండి' అంటూ నినాదాలు చేసి తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే డి, టికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. దేవరాపల్లి మండల కేంద్రంలో సూమారుగా 500 మంది బిల్డింగ్ వర్కర్లు వృత్తి చేసుకోని జీవిస్తున్నారని వారి పై మరో 500కి పైబడి కూలీలు అధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీరి అందరికీ ఇసుక అందక పోవడంతో ఎక్కడికక్కడ పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీని వలన పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇసుకకు అనుమతులు ఇవ్వడం లేదని, ఇసుక తేలేకపోతున్నామని టైర్‌బళ్ళ యాజమానులు చేబుతున్నారని అన్నారు. విచ్చల విడిగా ట్రాక్టర్లుతో అక్రమ ఇసుక రవాణా జరిగినంత కాలం అధికారులు పట్టించుకోలెదని ఇప్పుడు కుంటి సాకులు చేప్పి, ఇప్పుడు యడ్ల బళ్ళు సైతం పూర్తిగా నిలుపుదల చేసి ర్యాంపులు దగ్గర ట్రేంచల్ కట్టేసి బళ్ళు వెళ్ళకుండా చేస్తున్నారని తెలిపారు. ఇసుక పూర్తిగా నిలిచిపోవడం వలన దాదాపుగా వెయ్యి కుటుంబాలు పస్తులు ఉంటున్నాయి. అధికారులు సహృదయంతో అర్థం చేసుకోని టైర్‌బళ్ళుతోనైనా ఇసుకకు అనుమతి ఇవ్వాలని బిల్డింగ్ వర్కర్లకు ఇసుక సరఫరాకు సహాయం చేసి పనులు కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డి.వెంకన్న మద్దతు తెలియజేయగా నమ్మి నాగ రాజు, గొర్లె దేముళ్ళు, నమ్మి దేముళ్ళు, సబ్బవరపు మాలిబాబు, చిన్నబాబు, మన్నేల గోవిందు, కె.అప్పారావుతో పాటు అధిక సంఖ్యలో బిల్డింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

# 50వ వార్డులో ఎన్నికల కార్యాలయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం విశాఖపట్నం మాధవధారలో విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బను కట్ చేసి వార్డు కార్యలయాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, VKPCPIR చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ, రెడ్డి రాజ్యాధికార యుద్ధంలో అన్ని కులాలు మద్దతుదారులు మాత్రమే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ 2024 జరిగే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో అన్ని పార్టీల్లో జరిగిన పలువురు బడుగు బలహీన వర్గాల వారు తమకు జరిగిన అన్యాయంపై ప్రజాసంఘాల నాయకుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్‌చార్జ్ బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్‌కి అనేకమంది ఫోన్లు చేస్తున్నారు. తమ పార్టీలో ఇన్ని సంవత్సరాలు తమతో అనేక పనులు చేయించుకొని నియోజకవర్గ ఇంచార్జికి కనీసం సమాచారం లేకుండానే అభ్యర్థుల్ని మార్చి అన్యాయం చేశారని వాపోతున్నారు. ఈ విషయంపై రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుంచి రాజకీయ పార్టీల వల్ల అన్యాయనికి గురైన వారు పెట్టిన ఖర్చులు, సమయం వృధా అయ్యిందంటూ బావురమంటున్నారు. ఈ విషయంపై బిసి కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు కమ్మ, రెడ్డి వర్గాల మధ్య జరుగుతున్న రాజ్యాధికార యుద్ధమని ఈ యుద్ధంలో అన్ని కులాలు మద్దతు దారులుగా మాత్రమే ఉన్నారని పార్టీలు ముందుగా ఎంట్రీ గేట్ నియోజకవర్గాలకి 30 కోట్లుగా నిర్ణయించి ముందుకెళ్తున్న ఈ సమయంలో ప్రజాస్వామ్యం ధన స్వామ్యంగా మారే ప్రమాదం ఉన్నదని, ఏది ఏమైనా ప్రజలే అంతిమ తీర్పు ఇస్తారని అంటూ రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని వేణుమాధవ్ ఆకాంక్షించారు.

# రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా గర్భిణీలకు పళ్ళు, రొట్టెలు పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లిలో మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రముఖ సినీనటులు పృథ్వీరాజ్ (30 ఇయర్స్ ఇండస్ట్రీ) చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు పళ్ళు, రొట్టెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ మెగా ఫాన్స్, మెగా మెగా హీరోలు చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనకాపల్లిలో మెగా అభిమానులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని అత్యధికంగా అనకాపల్లిలో మెగా అభిమానులు ఉండడం చాలా సంతోషంగా ఉందని, రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం చేయడం చాలా ఆనందకరమైన విషయం అని, అభిమానుల ఆశీస్సులతో రామ్ చరణ్ వందేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాను అని పృథ్వీరాజ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రామ్ చరణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ మల్ల శ్రీను, ఉత్తరాంధ్ర చిరంజీవి యువత అధ్యక్షులు గల్లా కొండలరావు, కొణతాల శ్రీను, కొమ్మోజు రాజు, తాడి రామకృష్ణ, భరణికాన రాము, అప్పికొండ గణేష్, పీజే, పవన్, లక్ష్మణ్, ప్రశాంత్, అజయ్, సాయి, వరహాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం పి.ఎస్‌లో ఎన్నికల రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి/ చోడవరం, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికల కార్యాచరణలో భాగంగా చేపట్టవలసిన ప్రణాళిక, విధి విధానాల అమలుకు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సిఐ బి.సీ.హెచ్. స్వామి నాయుడు, కొత్తకోట సిఐ ఎల్.అప్పలనాయుడు, చోడవరం ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావులతో జిల్లా ఎస్పీ మురళీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎన్నికల నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు తు.చ. తప్పకుండా పాటించేలా చూడాలని, ఎటువంటి ఉల్లంఘనలు జరిగినా చట్టప్రకారం చర్యలు తప్పవని అధికారులకు ఆదేశించారు. రౌడీ షీటర్‌లకు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మంచి నడవడిక కలిగి ఉండే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.

ఎన్నికలు చెక్ పోస్టులతో పాటు, డైనమిక్ చెక్ పోస్టుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, నాటు సారా, మత్తు పదార్థాలు అక్రమ రవాణా, డబ్బు మరియు ఉచిత కానుకలు తదితర పంపిణీ అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు.

# అనకాపల్లిలో ఘనంగా కార్పెంటర్స్ డే




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ వడ్రంగి అసోసియేషన్, శ్రీ కామాక్షి పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్పెంటర్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్పెంటర్స్ అందరూ కలిసి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, ఎన్టీఆర్ వైద్య ఆలయంలో రోగులకు పళ్ళు, రొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి, కోటేశ్వరరావు, కోశాధికారి మునసాన రామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు గండి బాబ్జికి శుభాకాంక్షలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన గండి బాబ్జికి పద్మనాభం టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కె. అచ్చెంనాయుడు విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడిగా గండి బాబ్జి నియామకం పట్ల హర్షం వెలిబుచ్చారు. గండి బాబ్జి ఆధ్వర్యంలో రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న భరత్‌ను పార్లమెంటరీ పరిధిలో ఉన్న ప్రతి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో భరత్‌ను గెలిపిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# ఏయూలో జాతీయ సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వకళాపరిషత్, ఫిలాసఫీ & రెలీజియస్ స్టడీస్ విభాగం మరియు ACTS సంయుక్త నిర్వహణలో "ధార్మిక ఫ్లిన పరిణామం, ప్రాచీన సంప్రదాయాలపై ఆధునిక దృక్పథాలు" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశానికి ఫిలాసఫీ శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య యం జేమ్స్ స్టీఫెన్, హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు, బ్రిగామ్ యంగ్ యూనివర్శటీ ఆంత్రోపాలజీ ప్రొఫెసర్ ఆచార్య చార్లెస్ విలియం నికోలస్, బెంగుళూర్ ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ సిఈఓ డా॥ సంతోష్, ఆత్మీయ అతిథిగా సీనియర్ ఆచార్యులు యం వి కృష్ణయ్య, బెంగుళూర్ ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా॥ రాజేష్ హాజరయ్యారు.

శ్రీకాకుళం డా॥ బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కాళంగి రెమిరజిని కీలకోపన్యాసం చేసారు. ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ ప్రాచీన ధార్మిక విషయాలలో ఉన్న జ్ఞానాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలన్నారు. పూర్వం సనాతన సంప్రదాయాలు చాల చక్కగా నిర్వహించబడ్డాయని తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించేవారని నేడు ఇటువంటి సంప్రదాయాలు అంతరించి పోతున్నాయని ఆవేదన చెందారు. బెంగుళూర్ ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ సిఈఓ సంతోష్ జ్ఞానకణ్ ప్రసంగిస్తూ తన తండ్రి నెలకొల్పిన యాక్ట్స్ అకాడమీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఈ క్రమంలో తమ అకాడమీ ఆంధ్ర యూనివర్శిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులలో పరిశోధనా సామర్థ్యం పెంపొందుతుందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య యం జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు విస్తృతమయ్యాయని తద్వారా ప్రపంచం ఒక కుగ్రామంగా మారిపోయిందని అయితే మనుష్యుల మధ్య మానవతా విలువలు లోపిస్తున్నాయన్నారు. ధార్మిక జీవన విధానంతో మనుష్యుల మధ్య పెరుగుతున్న ఈ అంతరాన్ని తొలగించుకునే అవకాశం ఉందన్నారు.

కీలకోపన్యాసం చేసిన శ్రీకాకుళం డాబిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కాళంగి రెమిరజిని మాట్లాడుతూ మానవ సమాజంలో మతవిశ్వాసాలకంటే మానవతా దృక్పథం నెలకొల్పవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మనిషి మనిషి మధ్య మతం అడ్డుగోడగా ఉండకూడదని సర్వమతాల సారాంశం తోటివారిని ప్రేమించడమే నేర్పాయన్నారు. మనిషి ప్రవర్తనను సరైన మార్గంలోకి నడిపంచేది మతమేనన్నారు. మనిషి దీనిని తెలుసుకోకుండా స్వార్థంతో మతఘర్షణలకు పాల్పడుతూ సమాజాన్ని మనః శాంతి లేకుండా చేస్తున్నాడని దీనిని అందరూ ముక్తి కంఠంతో ఖండించవలసిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా బూసి వెంకటస్వామి, ఉత్కల్ యూనివర్సిటీ నుండి ఆచార్య నందిని మిశ్రా, విక్రమ్ దేవ్ యూనివర్సిటీ జైపూర్ నుండి ఆచార్య లక్ష్మణ్ పాత్రో, రమాదేవి మహిళా యూనివర్సిటీ కటక్ నుండి కళ్యాణి సారంగీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుండి ఆచార్య పి రామకృష్ణ చౌదరి, మహారాజ కళాశాల విజయనగరం నుండి తత్వ శాస్త్ర విభాగాధిపతి డా జి మాధవరావు, చరిత్ర విభాగాధిపతి జె వి రమణ, డా ॥ ముసుగు ప్రసాద్, డా॥ ద్రాక్షాయిణి, డా॥ కళ్యాణి, రాజధమ్మా, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు అన్యాయం జరిగింది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సీనియర్ పౌరాణిక నటులు మిర్తిపాటి ఈశ్వర్రావు, దేవాదుల శివ జోగారావులను అనకాపల్లి వేల్పుల వీధిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలోని కళాకారులకి పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయలేదని, కళాకారులకు గుర్తింపు కార్డులు లేవని, గత ప్రభుత్వం పాలనలో ప్రదర్శన చేసిన వాటికి రావలసిన కిరాయి నేటికీ ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలామంది గొప్ప కళాకారులు ఉపాధి లేక ఆకలితో చనిపోయిన సంఘటనలు ఉన్నా ప్రభుత్వంలో కనీసం చలనం లేని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం తీరుని దుయ్యబట్టారు. రంగస్థల కళాకారుల ప్రత్యేక కాలనీలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమం సంఘం ప్రతినిధి కనుబుడ్డి నరసింగరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతామణి నాటకాన్ని రద్దు చేశారని, ఇటువంటి సందేశాత్మక నాటకాన్ని రద్దు చేసిన పరిస్థితి చూసి రాష్ట్రంలో కళాకారులు కళా అభిమానులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని, నాటకంలో ఇబ్బందులు ఉంటే చిన్నపాటి మార్పులు చేసి ప్రదర్శనకి అనుమతి ఇవ్వాలనే ఆలోచన లేని పరిపాలన రాష్ట్రంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలసాని రమణ, శంకర్రావు, సూరిబాబు, మద్దాల జగదీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకోసం ఆర్థిక సహాయం చేసిన నాగ వంశ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పల కొండమ్మ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడ జక్కంపూడి కాలనీకు చెందిన కాళ్ళ మౌనిక భవాని చదువుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ, నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు దంపతులు 10000 /- ఆర్థిక సహాయం చేసారు. తండ్రి మరణంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి అనుకూలించక చదువులకు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న బొడ్డు దంపతులు విజయవాడ, రాణిగారితోట క్యాంపు కార్యాలయంలో ఆమెకు ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మౌనిక తండ్రి కాళ్ళ ఎర్రయ్య, తల్లి గారి తండ్రి కంటుబుక్త పైడినాయుడు వీరిద్దరూ గత 30 ఏళ్ళ నాటి నుంచి విజయవాడ నాగవంశం సంక్షేమ సంఘం అభివృద్ధి కొరకు తనతో కలసి పాటుపడ్డారని, వీరి కుటుంబ సభ్యులతో తనకు ఎంతో అనుబంధం ఉండేదని బొడ్డు అప్పల నాయుడు గుర్తుచేసుకున్నారు.

## జనసేన సిద్ధాంతాలు నచ్చే పార్టీలోకి వస్తున్నాం



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కూండ్రపు రమణ వారి సతీమణి త్రివేణి, చిప్పాడ అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులు రాజాన బాషా, నునపర్తి సచివాలయ కన్వీనర్ సిరపరపు రమణ, వైసీపీ సీనియర్ నాయకులు పోలీస్ శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు కూండ్రపు చినబాబు, ప్రస్తుత వార్డు మెంబర్లు వర్రీ పారునాయుడు, చుక్కా కృష్ణలతో పాటుగా మరికొందరు నేతలు అచ్చుతాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారి అనుచర వర్గ నాయకులతో పాటుగా ద్వారపురెడ్డి బాబ్జి ఆధ్వర్యంలో బుధవారం యలమంచిలి నియోజకవర్గ బీజేపీ, టీడీపీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికి విజయ్ కుమార్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజార్టీ ఇచ్చి సుందరపు విజయ్ కుమార్ని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవేణి, నియోజకవర్గ నాయకులు లాలం చందు, ప్రధాన కార్యదర్శి కొక్కెరగెడ్డ పవన్ విజయ్, బొందల శ్యామ్, ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సెల్ మెంబర్ పాట్నూరి శివశంకర్, పైల రామనాయుడు, నగిరెడ్డి నాగేశ్వరరావు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలపై పార్టీల రంగులు తొలగించాలి : రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



**విజయనగరం:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, భవనాలపై వున్న పార్టీల రంగులను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సి-విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులపై వంద నిముషాల్లోపే చర్యలు తీసుకొని నివేదికలు సమర్పించాలన్నారు. ప్రైవేటు భవనాలపై ఏదైనా ఒక పార్టీ జెండా, చిన్నపాటి బ్యానర్ లేదా స్టికర్ ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తామని, అయితే అందుకు ఆయా భవన యజమాని రాతపూర్వత అనుమతి తప్పనిసరిగా సమర్పించాల్సి వుంటుందన్నారు. ప్రైవేటు, వ్యక్తిగత వాహనాలపై పార్టీ జెండాలు, స్టిక్కర్‌లు ఏర్పాటు చేసుకోవచ్చని అయితే అవి మోటారు వాహనాల చట్టానికి లోబడి వుండాలన్నారు. వాణిజ్య పరమైన, రవాణా వాహనాలపై జెండాలు, స్టిక్కర్‌ల ఏర్పాటుకోసం తప్పనిసరిగా అనుమతి పొందాల్సి వుంటుందని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమాలను ప్రైవేటు స్థలాల్లో భవనాల్లో నిర్వహించుకోవడంలో అభ్యంతరం లేదని, అయితే బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి పొందాల్సి వుంటుందన్నారు. ప్రైవేటు భవనాలపై కొత్తగా హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతిచ్చేది లేదని స్పష్టంచేశారు.

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు, ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్‌లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెండింగులో వున్న ఫార్మ్ 7, 8 ల పరిష్కారం, రాజకీయ పార్టీలకు అనుమతుల జారీ, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ పటిష్టంగా అమలు తదితర అంశాలపై ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి రిటర్నింగ్ అధికారులతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ.లు ఎం.వి.సూర్యకళ, సాయిశ్రీ, బి.శాంతి, రిటర్నింగ్ అధికారులు నూకరాజు, మురళీకృష్ణ, నోడల్ అధికారులు అరుణశ్రీ, అరుణకుమారి, సందీప్ కంట్రోల్ రూం ఇన్‌ఛార్జి పి.బాలాజీ, ఎన్నికల విభాగం తహశీల్దార్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మపాల ఫ్యాక్టరీ భూములపై వైసీపీ నేతలు కన్ను పడింది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ భూములపై వైసీపీ నేతల కన్ను పడిందని మాజీ మంత్రి అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న శిరి స్పందన నృత్యాలయంలో బుధవారం కాఫీ విత్ కేడర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ స్థలాలను స్వాహా చేసేందుకు వైసిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోలేదన్నారు. ఫ్యాక్టరీ మూతపడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు నశిస్తున్నాయని వీరి పాలనకు చరమ గీతం పాడాలని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటాను అన్నారు. గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. 21,22 వార్డుల ప్రజలు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. స్థానికులు తమని పరిచయం చేసుకుంటూ రామ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించుకుని విజయోత్సవాలు మళ్ళీ ఇక్కడే జరుపుకోవాలని అన్నారు. రామకృష్ణ పోటీ చేయడం చాలా సంతోషకరమని, రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, మాజీ కార్పొరేటర్ జోగినాయుడు, జనసేన నాయకులు మళ్ళా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చోడవరంలో వైఎస్సార్సీపీకి షాక్



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరంలో వైఎస్సార్సీపీకి షాక్ తగిలింది. బుధవారం చోడవరంకు చెందిన మాజీ సర్పంచ్ దివంగ నేత సకురు పెంటారావు కుమారుడు సకురు కోటేశ్వర రావు మరియు వెలమ వీధికి చెందిన వైసీపీ నాయకులు కామిరెడ్డి నాయుడు, గునూరు హరి, గోర్లి నందు, లెక్కల రాంబాబు, లెక్కల వెంకటరావు, కామిరెడ్డి హరీష్, కామిరెడ్డి నారాయణమూర్తి, 20 మంది యువకులు, వెలమ సామాజిక వర్గ కుటుంబాలు టీడీపీలో చేరడం జరిగింది.

## వాసవి మాతను దర్శించుకున్న ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ చోడవరంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపొందే విధంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి మాత ఆశీస్సులు తనకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ పేద కుటుంబాన్ని ఆదుకోండి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డ భీమిలి జోన్ 3వ వార్డు బోయవీధి గ్రామానికి చెందిన మత్స్యకారుడు కాసరపు నూకరాజు కుటుంబాన్ని ఆర్థిక సహాయం ద్వారా ఆదుకోవాలని దాతలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

విశాఖపట్నం నోవెటెల్లో జిమ్ కోచ్ గా పనిచేస్తున్న కాసరపు నూకరాజు (39) మూడు నెలల క్రితం తెల్లవారుజామున డ్యూటీకి బయలుదేరుతుండగా భీమిలి శివాలయం గుడివద్ద కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించక అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయం అయింది. వెంటనే విశాఖపట్నంలో ఉన్న కేజిహెచ్‌కి 108 లో తరలించి చికిత్స చేయడమైనది. ఆసుపత్రిలో మూడు వారాలకు పైగా ఉన్నా చికిత్సలో ఎటువంటి పురోగతిలేదు. కాళ్ళు, చేతులు చలనం లేని స్థితిలో బోయవీధిలో గల వారింటికి తీసుకొని వచ్చారు. ఇక్కడే స్థానిక వైద్యుల పర్యవేక్షణలో ఫిజియో థెరఫి చేస్తూ నేటివరకు ప్రాధేయపడ్డారు. వైద్యుల సలహామేరకు విశాఖపట్నంలో ఉన్న ఏ1 ఆసుపత్రికి మరలా అంబులెన్స్ లో తీసుకొని వెళ్లారు. ఇతనికి తల్లిదండ్రులతో పాటు భార్య, రెండేళ్ల వయస్సు ఉన్న చిన్నబాబు ఉన్నాడు. పేద కుటుంబానికి చెందిన కాసరపు నూకరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని, వారికి దాతలు సహకరించి ఆర్థికంగా సహాయం చేసినట్లయితే ఉపశమనం కలిగే అవకాశం ఉందని గంటా నూకరాజు కోరారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకుంటే పెషేంట్ పేరుమీద ఉన్న బ్యాంకు ఖాతాకు గాని, ఫోన్ పే ద్వారా గాని సహాయం చేవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

**వివరాలు :** కాసరపు నూకరాజు,

**స్టేట్ బ్యాంకు ఖాతా నెంబర్ :** 32036433141 లేదా

**ఫోన్ పే నెంబర్ :** 9052424332 కి చేయవలసినదిగా గంటా నూకరాజు కోరారు.

## వందేమాతరం ఎక్స్ప్రెస్‌ను పూరి వరకు పొడిగించాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ వరకు నడుపుతున్న వందే భారత్ ఎక్స్ప్రెస్‌ని పూరి వరకు పొడిగించాలని విశాఖ కాంగ్రెస్ నాయకుడు పాశర్ల ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కళింగ రాజ్యంలో నివసించే విశాఖ వాసులు పూరి జగన్నాథ స్వామి దర్శనానికి వెళ్లడం ఒక యాత్రగా భావించేవారు. ఎంతో నమ్మకంతో ఉండే ఆ యాత్ర కొనసాగించడానికి భారత ప్రభుత్వం వందే భారత్ ఎక్స్ప్రెస్ విశాఖపట్నం నుంచి పూరి వరకు నడిపితే ఇక్కడి ప్రజలందరూ ఎంతగానో సంతోషిస్తారని తెలిపారు.

# దక్షిణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వై వి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచార శంఖంను పెద్దలు వైవి సుబ్బారెడ్డి పూరించారు. అనవాయితీగా 35వ వార్డు పూర్ణ మార్కెట్ కనకదుర్గమ్మ ఆలయంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తరాంధ్ర సమన్వయకర్త, రాజ్యసభ సభ్యుడు వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పూజలు చేసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రచారాన్ని ఆరంభించారు. 35వ వార్డులో రథసారదులుగా వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, సీనియర్ నాయకులు ఆది విష్ణురెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రచార రథాన్ని కదిలించారు. ముందుగా వైవి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీతో కలిసి కూటమి పేరుతో వైసిపి పై దాడి చేయడానికి వస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసే పార్టీతో జత కట్టిన కూటమికి ప్రజల ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఇక్కడ నుండే పాలన చేస్తారని చెప్పారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించి ముందుగా పోరాటానికి మద్దతు ఇచ్చిన పార్టీ వైసిపి అని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికలు పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్నాయని, ప్రజల శ్రేయస్సు సంక్షేమానికి పథకాలు రూపాయి అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లోకి నేరుగా చేర్చిన వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. దక్షిణంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని, అలానే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరిగిందని, 70 వేల గడపలకు 20,500 ఇల్లు పేదలకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. 175 నియోజకవర్గాల్లో దక్షిణ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ప్రజలను కోరారు. ఇక్కడ దుర్గమ్మ వారి ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మళ్లీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలు దీవెనలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యేగా మళ్లీ కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో వాడి వినిపించేందుకు ఇక్కడి ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని రెండు లక్షల మెజార్టీతో మనమంతా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ డైనమిక్ లీడర్ వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవలు, జగనన్న అందించిన సంక్షేమ అభివృద్ధి ఈ ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో 175 కూడా ప్రజలు ఆశీర్వచనాలు అందిస్తారని అన్నారు. మహిళలకు బీసీలకు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రినీ చేసుకోవాలన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం సాధ్యం కాదన్నారు. విజయోత్సవ ర్యాలీగా సాగిన ప్రచార యాత్రలో ప్రజలు ఎక్కడికక్కడ హారతులు పడుతూ పూల వర్షం కురిపించారు. ఇక దక్షిణ వైసీపీ శ్రేణులు ఆనందహేలతో నృత్యాలు చేసి వాసుపల్లి ప్రచార యాత్రకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, గ్రంథాలయ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, నియోజకవర్గ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్, గరికిన గౌరీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరి జోన్స్, కోడూరు అప్పల రత్నం, భారీ సంఖ్యలో దక్షిణ నియోజకవర్గ వైసిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



పాడేరు, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను అరకు, పాడేరు రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎటువంటి అపోహలకు తావు లేకుండా అన్ని భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటింగ్ ముందు రోజు ఎన్నికల సామగ్రి పంపిణీ చేయాల్సిన విధానం, కౌంటింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేసారు.

ఈ పరిశీలనలో పాడేరు రిటర్నింగ్ అధికారి మరియు జేసి భావన వశిష్ట్, అరకు రిటర్నింగ్ అధికారి మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ఎం రాజు, సర్వేఅండ్ లాండ్స్ అధికారులు, స్థానిక తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

**భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి. నెం. 2443, భీమునిపట్నం - 531163**
**ఫోన్‌నెంబర్లు : 08933-228234, 96427 26662**

### ఎన్నికల ప్రకటన

భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి. నెం. 2443, భీమునిపట్నం యొక్క ఖాళీ అగు ఇద్దరు డైరెక్టర్ల పోస్టులకు తే. 27-04-2024 ది శనివారం ఉదయం గం.8.00ల నుండి మధ్యాహ్నం గం. 3.00 ల వరకు భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి, డోర్.నెం. 10-36-284, కృష్ణాకోలని బస్ స్టాండ్, భీమునిపట్నం ఆవరణములో ఎన్నికలు జరపబడును.

| | | |
|---|---|---|
| ఎన్నికల ప్రక్రియ | :- | బిల్డింగ్ సొసైటీ కార్యాలయంలో |
| నామినేషను ఫారములు స్వీకరణ | :- | తే. 01-04-2024 ది సోమవారం ఉదయం గం.10.00ల నుండి సాయంత్రం 4.00 ల వరకు. |
| నామినేషనులు పరిశీలన | :- | 02-04-2024 ది మంగళవారం ఉదయం గం. 10.00 ల నుండి. |
| నామినేషనులు ఉపసంహరణ | :- | తే. 03-04-2024 ది బుధవారం సాయంత్రం గం. 5.00 ల వరకు |

పైన తెలిపిన విషయములు సంఘ సభ్యులు అందరకు ఇందు మూలముగా తెలియజేయడమైనది. తదుపరి సమాచారం నిమిత్తం సంఘం పని చేయు వేళలలో సంఘం నుండి తెలుసుకోవలసిందిగా కోరడమైనది.

ఎన్నికల అధికారి
BMACBS Ltd., భీమునిపట్నం.

భీమునిపట్నం
తే: 27-03-2024ది




# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయండి


## ఫిర్యాదులు పరిష్కరించండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని, సి విజిల్ లో అందిన ఫిర్యాదుల పరిష్కార చర్యలు, పత్రికల, చానెళ్ళలో వచ్చిన ప్రతికూల వార్తలపై సకాలంలో స్పందించి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా స్పష్టం చేసారు. బుధవారం విజయవాడ ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, వివిధ నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షలో సిఇఓ మాట్లాడుతూ పలు అనుమతులకు 48 గంటల ముందుగా సువిధ యాప్ లేదా వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని, వాటిని పరిశీలించి 24 గంటలలో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. అదేవిధంగా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను పటిష్ట పరచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళి, ఇఎస్ఎంఎస్, సోషల్ మీడియా, ప్రకటనలు తదితర అంశాలకు సంబంధించి సిఇఓ వివరించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, ఓటింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూములకు భద్రంగా చేర్పించటం, కౌంటింగ్ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నికల అధికారుల సందేహాలను నివృత్తి చేసారు.

కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, పాడేరు రిటర్నింగ్ అధికారి మరియు జేసి భావన వశిష్ట్, అరకు రిటర్నింగ్ అధికారి మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఆర్ఓ బి. పద్మావతి, ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్, పలువురు నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676